www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
04.01.2024
సంపుటి:2 సంచిక:75

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## అన్నా.. నా కొడుకు పెళ్లికి రండి

- సీఎం జగన్ కు సోదరి షర్మిల ఆహ్వానం
- అరగంటపాటు భేటీ.. అనంతరం నేరుగా ఢిల్లీకి

..మిగతా 2 లో



# కాళేశ్వరంపై విచారణకు సిద్ధం

- కాంగ్రెస్ కు అనుకోకుండా అవకాశం వచ్చింది
- బీఆర్ఎస్‌పై జరిగిన దుష్ప్రచారాన్ని సరిగ్గా ఎదుర్కొ లేకపోయాం
- గ్రామస్థాయిలో బీఆర్ఎస్ ఓడిపోతుందని అనుకోలేదన్న చర్చ
- సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంది బీఆర్ఎస్సే
- కాంగ్రెస్ 420 హామీలపై బుక్‌లెట్ విడుదల
- బీఆర్ఎస్ నేతలపై దాడులను సహించం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దేశంలో దివాలా తీసిన పార్టీకి తెలంగాణలో అనుకోకుండా అవకాశం వచ్చిందని.. అయితే మోసపూరిత హామీలతోనే ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. అలాంటి వాళ్ల బెదిరింపులకు భయపడేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

**ఎమ్మెల్యే ను వద్దనుకున్నం కానీ..**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తర్వాత నాయకులు నుంచి కార్యకర్తల నుంచి అనేక అభిప్రాయాలు వచ్చాయని, ఈరోజు జరిగిన ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో అభిప్రాయాలను కార్యకర్తలు వ్యక్తపరిచారని, గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ ముఖ్యమంత్రి గా దిగిపోతారని ఓడిపోతారని కలలో కూడా అనుకోలేదని చర్చించుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యే ను వద్దనుకున్నం గానీ టిఆర్ఎస్ ప్రభుత్వం పోతుందనుకోలేదని చర్చించుకుంటున్నారని మన నాయకులు చెప్పారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేపట్టిన కొన్ని కార్యక్రమాలకు కొన్ని సవరణలు చేస్తే బాగుండేది అనే సూచనలు

..మిగతా 2 లో

# బొక్కలు విరిగినా..
# బీఆర్ఎస్ కు బుద్ధి రాలే..

- రాష్ట్రాన్ని చెరుకు తోటల్లో పందుల్లా దోచుకుతిన్నరు
- ఆ పార్టీ నేతల విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలె..
- పార్లమెంట్ ఎన్నికల్లో టార్గెట్ 17 గా పని చేయాలి
- బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డికి ఆదాయం తగ్గినట్లుంది
- అందుకే కాళేశ్వరంపై సీబిఐ ఎంక్వైరీ కోరుతున్నడు
- కాళేశ్వరంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేసి తీరుతాం
- పీసీసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్
- రేపు, ఎల్లుండి జిల్లాల నేతలతో రివ్యూ చేస్తానని వెల్లడి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా పని చేశామని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పిలుపునిచ్చారు. పార్టీ కోసం ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు శ్రమించారని, వారి త్యాగాల ఫలితంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి తదితరులు పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన తెలంగాణ ప్రజలకు, పార్టీ విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశారు. అనంతరం పీసీసీ చీఫ్‌రేవంత్‌రెడ్డి మాట్లాడు



తూ.. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను బొక్కలు విరిచినా.. బుద్ధి రాలేదని విమర్శించారు. చెరుకు తోటల్లో పడిన అడవి పందుల్లా తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుతిన్నదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ విమర్శలను దీటుగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచించారు. టార్గెట్ 17 పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో పనిచేయాలని..12కు తగ్గకుండా సీట్లను గెలిపించుకోవాలని తెలిపారు. ఈ నెల 8న 5 జిల్లాలు..

..మిగతా 2 లో



# 'అమర రాజా' సంపూర్ణ సహకారం

- లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంసిద్ధం
- దివిటిపల్లిలో గిగా ప్రాజెక్టు ఏర్పాటుకు అంగీకారం
- తెలంగాణలో అమర రాజా భారీ పెట్టుబడులు
- రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఆ సంస్థది కీ రోల్
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- సీఎం తో కంపెనీ సీఎండీ గల్లా జయదేవ్ భేటీ

..మిగతా 3 లో

## పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాం..

- సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ప్రతినిధుల చర్చలు
- ఏరోస్పేస్, డేటా సెంటర్ ఏర్పాటుకు చర్యలు
- పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తామన్న సీఎం




..మిగతా 2 లో

## ఈ నెల 17 లోగా..'అభయ హస్తం'
# డాటా ఎంట్రీ పూర్తి చేయండి

- కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి ఆదేశం
- ఎంట్రీలో ఆధార్, రేషన్‌వివరాలే ప్రామాణికంగా తీసుకోవాలి
- 57 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని వెల్లడి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం అప్లికేషన్ల డాటా ఎంట్రీలను ఈ నెల 17 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణ, దరఖాస్తుల డాటా ఎంట్రీ లపై జిల్లా కలెక్టర్లతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయితీలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా సక్సెస్‌ఫుల్‌గా నిర్వహిస్తుండడంపై కలెక్టర్లను సీఎస్‌అభినందించారు. ఈ నెల 6న ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో



..మిగతా 2 లో



## హిందూ దేవుళ్లంటే ఒవైసీకి చులకన

- అందుకే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు
- అయోధ్య విగ్రహప్రతిష్ఠపై వివాదం చేసేందుకు కుట్ర
- ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకే కుట్రలు
- బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శలు

..మిగతా 3 లో

# కేసీఆర్ కుటుంబ అవినీతిపై విచారణ జరపాలి

- కేసీఆర్ కు అన్ని ఆస్తులెక్కడివి?
- హరీశ్ రావు ఏ శ్రమతో వేల కోట్ల ఆసామి అయ్యాడు?
- కేటీఆర్, కవిత, సంతోష్ రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి?
- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ

**విశాలభారతి,హైదరాబాద్:**

కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా పాలన కార్యక్రమంలో నిలదీయాలని, ఒత్తిడి చెయ్యాలని ప్రజలను కోరుతూ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యుల పై మావోయిస్టు పార్టీ పలు ఆరోపణలు చేసింది. కాళేశ్వరం పేరిట దోపిడీ, మిషన్ భగీరథ పైపుల ద్వారా అవినీతి, మేడిగడ్డ ప్రాజెక్టులో కోట్లాది రూపాయల ప్రజాధన దుర్వినియోగం ఇలా అంతటా ప్రజలను వంచించారని ఆరోపించింది. ప్రభుత్వాలిచ్చే శ్వేత పత్రాలు అవినీతి ధనాన్ని గురించి వివరించే అవకాశం లేదు. ఇక స్వేద పత్రాలు వాస్తవాలను వెల్లడించవు. అందువల్ల వాస్తవాలను ప్రజలకు తెలియపరచాలని పేర్కొంది.

కేసీఆర్ కు అన్ని ఆస్తులెక్కడివి? హరీశ్ రావు ఏ శ్రమతో వేల కోట్ల ఆసామి అయ్యాడు? కేటీఆర్, కవిత, సంతోష్ రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి? కాళేశ్వరం ద్వారా మేఘ కృష్ణారెడ్డి మీదుగా కుటుంబం పొందిన పర్సెంటీజీల వివరాలేంటి? సెక్రెటేరియేట్, కలెక్టరేట్లు, స్మృతి చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, వరంగల్ హాస్పిటల్ ద్వారా


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

చేతులు మారి కేసీఆర్ కుటుంబానికి చేరిన మొత్తం ఎన్ని లక్షల కోట్లు? అని ప్రశ్నించింది.ప్రజాకంటక నయీమ్ ముఠా

..మిగతా 2 లో

# బొక్కలు విరిగినా..
# బీఆర్ఎస్ కు బుద్ధి రాలే..

మొదటిపేజీ తరువాయి

9న 5 జిల్లాల నేతలతో సమీక్షించనున్నట్లు చెప్పారు. 20 తరువాత క్షేత్ర స్థాయి పర్యటనల్లో పాల్గొంటానని తెలిపారు.

'బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఆదాయం తగ్గినట్టుంది. అందుకే కిషన్ రెడ్డి కాళేశ్వరంపై సీబీఐ ఎంక్వయిరీ కోరుతున్నారు. ఆనాడు స్వయంగా నేను సీబీఐ ఎంక్వయిరీ కోరినపుడు ఏం చేశారు. దొంగను గజదొంగకు పట్టించాలని కిషన్ రెడ్డి అడుగుతున్నాడు. కాళేశ్వరం అవినీతిపై మేం జ్యుడీషియల్ విచారణ చేసి తీరుతాం. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు. ఇద్దరూ కలిసే కాళేశ్వరం పేరుతో దోచుకున్నారు. పాలమూరు ఎత్తిపోతలకు అన్యాయం చేశారు' అని రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉచిత బస్ సౌకర్యం సక్సెస్అయ్యిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్యకర్తల కష్టంతోనే ప్రభుత్వంలోకి వచ్చామని, వారి కష్టాల్లో పాలు పంచుకొంటూ సహకారాన్ని అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులంతా ఒక్క కుటుంబంగా పని చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులతో పీసీసీ వారి వారి అభిప్రాయాలను తెలుసుకుంది. పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు స్థలాలు కేటాయించాలని నాయకులు, కార్యకర్తలు కోరారు. పార్టీ గెలుపునకు పని చేసిన వారిందరికీ న్యాయం జరిగేట్లు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

**పార్లమెంట్ఎన్నికల్లో మరింత కష్టపడాలి**
**– ఏఐసీసీ ఇన్‌చార్జి దీప్‌దాస్‌మున్షీ**

పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నాయకులు ఈసారి మరింత శ్రమించాలని, ప్రభుత్వం పార్టీ సమన్వయంతో కలిసి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలుతో ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని తెలిపారు. గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కార్యకర్తలు పదేళ్లు కష్టపడ్డారని ప్రజల సుదీర్ఘ ఆకాంక్షను నెరవేర్చామన్నారు. హైదరాబాద్‌లో బోగస్ ఓట్లు చాలా ఉన్నాయని, నాయకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పని చేయాలని సూచించారు.

మూడు తీర్మానాలు

నాలుగు గంటల పాటు జరిగిన టీపీసీసీ కార్యవర్గ భేటీ మూడు తీర్మానాలు తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన వారికి గుర్తింపు.. తెలంగాణ నుంచి సోనియా పోటీ చేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. మరోవైపు బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శల్ని ధీటుగా తిప్పికొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలకు ఎకరం స్థలం కేటాయించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జోనల్ వ్యవస్థను సమీక్షించేందుకు ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఎస్సీ కమిషన్ రద్దు చేసి, త్వరలో కొత్త కమిషన్ నియమిస్తామన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా గడవక ముందే.. కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పుస్తకాలు విడుదల చేయడంపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

జనవరి 8, 9న పార్లమెంట్ ఎన్నికలపై ఉమ్మడి జిల్లా నేతలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. 11,12,13న పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంత్రులు, నేతలతో ఎన్నికలపై సమావేశమవుతారు. ఆ తర్వాత 14 నుంచి 4 రోజుల పాటు దావోస్ పర్యటనకు సీఎంతోపాటు మంత్రి శ్రీధర్ బాబు వెళ్లనున్నారు. ఈ టూర్ తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు చేపట్టనున్నారు.

**రాష్ట్రంలో స్వాతంత్ర్యం వచ్చినట్లు ప్రజలు ఫీలవుతున్నరు..**
**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. దశాబ్ద కాలం తర్వాత రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు గొప్ప అవకాశం ఇచ్చారని, మార్పును కోరుకున్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన పని చేస్తున్న వారంతా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని 'భట్టి' సూచించారు. గత ప్రభుత్వం ఆర్థిక అరాచకత్వంతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసి అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మన రాష్ట్రం ఒక వైపు బలోపేతం కావాలని, మరోవైపు మనం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఒక ఫీల్ గుడ్ ఫాక్ట్ వచ్చిందని, ఒక స్వాతంత్ర్యం వచ్చినట్టు ప్రజలు ఫీల్ అవుతున్నారని భట్టి విక్రమార్క వివరించారు.

# సాహో.. సాయిదీప్

- ఏఎఫ్ఎం రేసింగ్ చాంపియన్‌గా తొలి భారతీయుడు
- అమెరికా గడ్డపై సత్తా చాటిన తెలుగు రేసర్
- 69 ఏండ్ల చరిత్రలో మొదటిసారి అగ్రస్థానం
- ఎదిగే రేసర్లకు సాయమందిస్తానని వెల్లడి



విశాల భారతి, స్టేట్ బ్యూరో:

69 ఏండ్ల అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ మోటార్ సైక్లిస్ట్ (ఏఎఫ్ఎం) రేసింగ్‌లో ఇప్పటివరకూ ఏ భారతీయుడు సాధించలేనిది.. ఒక తెలుగువాడు సాధించాడు. చాంపియన్‌గా అమెరికా గడ్డపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేశాడు. తరతరాలుగా గుర్తుండిపోయేలా.. యువతకు ఆదర్శంగా నిలిచిన అతడే తిరుపతికి చెందిన మోటార్ సైక్లిస్ట్ సాయిదీప్. కష్టతరమైన ఈ రేసులో విజేతగా నిలువడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. అమెరికాలో జరిగిన పోటీల్లో సత్తాచాటడం భారతీయుడిగా.. అందులోనూ తెలుగువాడిగా ఎంతో గర్వంగా ఉందని తెలిపాడు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే భారత రేసర్లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సాయిదీప్ తెలిపాడు.

అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ మోటార్ సైక్లిస్ట్ (ఏఎఫ్ఎం) చాంపియన్ షిప్ పోటీల్లో భారతీయ రేసర్ ప్రతిభ చాటాడు. డిసెంబర్ 31 వరకు అమెరికాలో జరిగిన బటన్ విల్లో వే పార్క్, థండర్ వీల్ రేస్‌లలో తిరుపతికి చెందిన ఎం. సాయిదీప్ అగ్రస్థానంలో నిలిచాడు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈ ఏడాది జరిగిన అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ మోటార్ సైక్లిస్ట్స్ చాంపియన్ షిప్ (ఏఎఫ్ ఎం)లో కవాసాకి నింజాతో సాయిదీప్ రేసింగ్ లో విజేతగా నిలిచాడు. ఏఎఫ్ఎమ్ అనేది 1954 లో స్థాపించబడిన అమెరికాలోని పురాతన మోటార్ సైకిల్ రోడ్ రేసింగ్ ఆర్గనైజేషన్. అప్పటి నుంచి దీనిలో చాంపియన్ షిప్ సాధించడం ఏ భారతీయుడికి సాధ్యం కాలేదు. 69 ఏండ్ల ఏఎఫ్ఎం చరిత్రలో చాంపియన్ షిప్ నెగ్గిన తొలి భారతీయుడు ఎం.సాయిదీప్ కావడంతో ఆయన కుటుంబం, బంధువులు, స్నేహితులు అంతా సంబురాల్లో మునిగితేలుతున్నారు. ఏఎఫ్ఎం చాంపియన్ షిప్ సాధనలో నంబర్ వన్ స్థానంలో నిలువడమే లక్ష్యంగా సాయిదీప్ ముందుకుసాగాడు. ఆ పోరులో సాయిదీప్, అతడి కవాసాకి టీమ్ అసాధారణ ప్రదర్శన చేసిందనే చెప్పాలి. 2023 సీజన్ లో అనేక రేసుల్లో విజేతగా నిలవడంతో ఆయన ఆత్మవిశ్వాసం ఇనుమడించింది. ఏఎఫ్ఎం చాంపియన్ షిప్ నెగ్గాలని ఆయన మనస్సులో గట్టిగా అనుకున్నారు. గొప్ప విజయం అందుకున్నారు. ఈ ఏడాదిని అద్భుతంగా, ఆనందంగా ముగించారు.

**చాంపియన్ షిప్ సాధనలో ప్రయాణం సాగిందిలా..**

ఫార్ములా 40 లైట్ వెయిట్ నోవీస్ ఈవెంట్ సందర్భంగా బటన్ విల్లో రేస్ వే పార్క్, థండర్ హిల్ రేస్ వేలో అతడు అనేక స్పీడెస్ట్ ల్యాప్ టైమ్ రికార్డులు, ఎన్నో విజయాలను సాధించాడు. 176 పాయింట్లు సాధించి అత్యుత్తమ చాంపియన్ షిప్ ను గెలుచుకున్నాడు. ఏకైక భారతీయ సాధకుడిగా సగర్వంగా నిలిచాడు. చివరి రేసు వరకు ఈవెంట్ అంతటా ఎంతో కఠినమైన పోటీని ఎదుర్కొని అద్భుత విజయం సాధించానని ఆనందంగా చెప్పాడు.

అలాగే వరల్డ్ బ్రాండ్ బిల్డింగ్ అనుభవం, ఇంటర్నేషనల్, నేషనల్ చాంపియన్ షిప్ రేసు జట్లలో అతడికి ప్రత్యక్ష అనుభవం ఉంది. అలాగే రోడ్ రేసింగ్ పై లోతైన అవగాహన సాయిదీప్ ది. ఇంగ్లాండ్ మరియు కాలిఫోర్నియాలో శిక్షణ పొందిన సాయిదీప్ లగునా సెకా, ఇన్ఫినియన్ రేస్ వే, ఫొంటానా, విల్లో స్ప్రింగ్స్, స్ట్రీట్స్ ఆఫ్ విల్లోస్, థండర్ హిల్ రేస్ వే, రెనో ఫెర్న్లీ రేస్ వే, బటన్ విల్లో రేస్ వేతో సహా ప్రముఖ యుఎస్ రేస్ ట్రాక్ లలో ట్రాక్ డేస్ ను అతడు నిర్వహించాడు.

ఇలాంటి చిరస్మరణీయ విజయాలే ఇండియాకు కావాలి. అన్ని రంగాల్లో మన యువకులు దూసుకెళ్లాలి. ప్రతీ ఆట, ప్రతీ పాట మనదే కావాలి.. ప్రపంచ యవనికపై మన యువత మెరిసిపోవాలి.. సాయిదీప్ ను ఆదర్శంగా తీసుకుని యువతరం దూసుకెళ్లాలి.

**సాయిదీప్ విజయ పరంపర ఇది..**

కాలిఫోర్నియాలోని పోర్షే క్లబ్ లో సూపర్ కార్ల రేసింగ్, అమెరికాలోని ఏఎఫ్ ఎం, డబ్ల్యూఈఆర్ ఏ, సీఆర్ ఏ సిరీస్ లతో కలిసి సూపర్ బైక్స్ లో ప్రొఫెషనల్ గా పోటీపడుతున్న అనుభవం సాయిదీప్ కు ఉంది. ఎంఎస్ ధోనీ, అరుణ్ పాండే, నాగార్జున, నందీష్, అమిత్, సత్య వంటి ప్రముఖులతో కలిసి మహీ రేసింగ్ టీమ్ ఇండియా వ్యవస్థాపకుడు, సహ యజమానిగా కూడా సాయిదీప్ కీలక పాత్ర పోషించాడు. జట్టు నిర్వహణలో అంతర్భాగంగా, మహీ రేసింగ్ జట్టు 2013 లో ప్రపంచ చాంపియన్ షిప్ ను గెలుచుకోవడం ద్వారా చరిత్రాత్మక మైలురాయిని సాధించింది. దాని ద్వారా క్రీడా చరిత్రలో ఈ ఘనత సాధించిన మొదటి భారత జట్టుగా నిలిచింది. 2010లో మోటోజీపీ సపోర్ట్ రేసులో అర్హత సాధించిన తొలి భారతీయుడిగా సాయిదీప్ నిలిచాడు. అప్పటి నుంచి అతడు మోటోజీపీ, మోటో అమెరికా, వరల్డ్ ఎస్బీకే జట్లతో కలిసి ఫార్ములా 1, నాస్కార్, ఇండీకార్ సిరీస్, మలేషియా జిపి సూపర్ కార్ సిరీస్, మోటోజీపీ, ఏషియన్ జీపీ, ఏఎంఏ రేసింగ్, వరల్డ్ సూపర్ బైక్ వంటి వివిధ గ్లోబల్ రేసింగ్ ఈవెంట్లలో సాయిదీప్ పాల్గొన్నాడు.







# అన్నా.. నా కొడుకు పెళ్లికి రండి

విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:

మార్పువైఎస్ షర్మిల తన సోదరుడు, ఏపీ ముఖ్యమంత్రి జగన్ ను కలిశారు. తన కుమారుడి నిశ్చితార్థం జనవరి 22న జరగనున్నందున ఆహ్వానపత్రికను అందించారు. షర్మిల వెంట భర్త అనిల్, కుమారుడు వైఎస్ రాజారెడ్డి, కుటుంబసభ్యులు కూడా ఉన్నారు. అరగంట పాటు వైఎస్ షర్మిల, జగన్ కుటుంబాలు సమావేశం అయినట్లు సమాచారం. లోనికి మీడియాను అనుమతించలేదు. అన్న వైఎస్ జగన్, వదిన వైఎస్ భారతిని కలిసి తన కుమారుడు రాజారెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను షర్మిల అందించారు. అనంతరం విజయవాడలోని నోవాటెల్ హోటల్‌కు షర్మిల బయలుదేరి వెళ్లారు. అక్కడ విశ్రాంతి తీసుకుని.. రాత్రి 8.50 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు..

అంతకుముందు వైఎస్ షర్మిల, ఆమె కుటుంబ సభ్యులు కడప నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి భారీ బందోబస్తు నడుమ ఆమె తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసానికి వెళ్లారు. షర్మిల ఎయిర్ పోర్టుకు చేరుకోగానే ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఆమె ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపడతారనే ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ అభిమానులు, షర్మిల మద్దతుదారులు చాలా మంది గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు వద్ద షర్మిల మాట్లాడుతూ.. తన కుమారుడి నిశ్చితార్థ వేడుకకు ఆహ్వాన పత్రికను జగన్ కు అందించడానికి వచ్చానని చెప్పారు. ఇలాంటి వేడుకలకు అందర్నీ ఆహ్వానించాలి కాబట్టి.. తన సోదరుడి వద్దకు వస్తున్నట్లు చెప్పారు.

**తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద ఆర్కే హడావుడి**

వైఎస్ షర్మిల, వారి కుటుంబ సభ్యులకు ఎయిర్ పోర్టులో ఆళ్ల రామకృష్ణారెడ్డి స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసానికి షర్మిల బయల్దేరి వెళ్లారు. వైఎస్ షర్మిల కాన్వాయ్ జగన్ క్యాంప్ ఆఫీస్ లోనికి వెళ్లిన కొద్ది నిమిషాలకు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి కూడా అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు ఆయన్ని చుట్టుముట్టగా.. రేపు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతారని.. ఆమె ఏపీ కాంగ్రెస్ విభాగం అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టగానే తాను కూడా కాంగ్రెస్ లో చేరతానని ఆర్కే స్పష్టం చేశారు. ఆ పార్టీలో చేరిన తర్వాత ఆ పార్టీ లైన్ లోనే వెళ్తానని స్పష్టం చేశారు.





# కేసీఆర్ కుటుంబ అవినీతిపై
# విచారణ జరపాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్ కౌంటర్ అనంతరం జప్తు అయిన నాలుగయిదు వేల కోట్ల నగదు ఎవరికి చేరింది? ఇవన్నీ శ్వేత పత్రాల పరిధికి రావు గదా? ఈ ప్రజాధనాన్ని తిన్న కేసీఆర్ కుటుంబాన్ని ఏ ప్రజాకోర్టులో పాలకులు శిక్షించగలరు? కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌజ్, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌజ్, కవిత మూడుకోట్ల రూపాయల చేతి గడియారం, సంతోష్ రావు గ్రీన్ స్కీము భండారం బయటకు రావాలని పేర్కొంది. శ్వేత పత్రాలు బయటపెట్టిన పాలకులు కేసీఆర్ అక్రమ ఆస్తుల శ్వేత పత్రం విడుదల చేసే ధైర్యం చేయగలరా? ప్రజా ఆస్తులను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షించండి.ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వం ను విచారించాలని డిమాండ్ చేయండి అంటూ మావోయిస్ట్ పార్టీ పేర్కొంది.

కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చెయాలని డిమాండ్ చేసింది. మంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యం అమలు చేస్తామని పలుసార్లు ప్రకటించారు. ఆచరణలో ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి. కాంగ్రెసు ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రజలందరూ డిమాండ్ చేయాలని కోరుతున్నాం. ఈ డిమాండ్స్ ను "ప్రజాపాలన"లో అడగండి, నిలదీయండని జగన్ లేఖలో పేర్కొన్నారు.

# ఈ నెల 17 లోగా..'అభయ హస్తం'
# డాటా ఎంట్రీ పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి

చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారులు, మండల డెవలప్ మెంట్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డాటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్‌వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ డాటా ఎంట్రీ చేపట్టేందుకుగాను జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో ట్రెయినీ అఫ్ ట్రైనర్ (టీవోటీ) లకు ఈ నెల 4న ట్రైనింగ్ ఇస్తారని, ఈ టీవోటీ లు జిల్లా స్థాయిలో డాటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై 5న శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ నెల 5 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు అభయ హస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి చేయాలని, ఈ డాటా ఎంట్రీ సందర్భంగా, దరఖాస్తు దారుల వివరాల నమోదులో ఆధార్ నెంబర్, వైట్ రేషన్ కార్డు లను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకుగాను, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డీటీపీ ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని, అవసరమైతే ప్రైవేట్ ఆపరేటర్లను హైర్ చేసుకోవాలని సీఎస్‌సూచించారు. నిన్నటి వరకు దాదాపు 57 లక్షల దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, దరఖాస్తు ఇవ్వని వారు, తిరిగి చేయొచ్చని తెలిపారు.

# పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నాం..

- సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ప్రతినిధుల చర్చలు
- పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తామన్న సీఎం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణలో పెట్టుబడులకు తాము సిద్ధంగా ఉన్నట్లు అదానీ గ్రూప్ మరోమారు ముందుకు వచ్చింది. బుధవారం సెక్రెటేరియట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పోర్ట్స్ - సెజ్ సిఇఓ, గౌతమ్ అదాని పెద్ద కుమారుడు కరణ్ అదానీ, అదాని ఎరో స్పేస్ సిఇఓ ఆశీష్ రాజ్ వన్షి లతో చర్చలు జరిపారు. పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు కొత్త పరిశ్రమలకు తెలంగాణ ప్రభుత్వం తగినన్ని వసతులు, రాయితీలు కల్పిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అదానీ గ్రూప్ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఇప్పటికే తలపెట్టిన పాత ప్రాజెక్టులను కొనసాగిస్తామని, కొత్త ప్రాజెక్టుల స్థాపనకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కోరుతున్నామని అదానీ గ్రూప్ ప్రతినిధులు అన్నారు.ప్రభుత్వం మారినప్పటికీ తెలంగాణలో పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనకు తమ కంపెనీ ముందు నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఐటి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సీఎం సెక్రటరీ షానవాజ్ ఖాసిమ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై విచారణకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

వచ్చాయి. పది సంవత్సరాలు తెలంగాణలో జరిగిన అభివృద్ధి పైన గానీ తాగునీరు విద్యుత్తు సాగునీరు అంటే అంశాల పైన ఇలాంటి ఫిర్యాదులు తెలిపారు.

**దివాలాకోరు రాజకీయాలు**

ప్రభుత్వంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి.. దివాలాకోరు రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు. ల్యాండ్ క్రూజర్ వాహనాల విషయంలో కాంగ్రెస్ నాయకులు చిల్లరగా మాట్లాడుతున్నారు. అవి సొంతానికి వాడుకునే వాహనాలు కాదు. కేవలం హామీల అమలు పక్కనపెట్టడానికే కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారాయన. కాళేశ్వరంపై విచారణకు సిద్ధమన్న కేటీఆర్.. తప్పు చేయని తాము ఎవరికీ భయపడబోమని అన్నారు.

**వారిద్దరి మధ్య ఒప్పందం**

దేశంలో దివాలా తీసిన పార్టీకి తెలంగాణలో అనుకోకుండా అవకాశం వచ్చింది. రైతు బంధుపై ఇప్పటి దాకా అతీగతీ లేదు. సొంత రాష్ట్రం పరపతిని తగ్గించే విధంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్‌ను బండి సంజయ్ పొగుడుతున్నారు. వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరినట్లు ఉంది. బీజేపీలో బలమైన అభ్యర్థుల్ని బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించింది. అయితే.. కాంగ్రెస్ బీజేపీ ఒక్కటే. అందుకే 2019 ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. పార్టీని మరింత బలంగా చేసుకుంటే బాగుంటుందని సూచించారు. ఇంటికో ఒక ఉద్యోగము ..ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ వంటి అంశాలలో జరిగిన దుష్ప్రచారాన్ని ఖండించడంలో మన పార్టీ విఫలమైందని అభిప్రాయపడ్డారు.

**420 హామీలపైనా బుక్లెట్**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తం. పార్టీ కార్యకర్తలందరికీ కూడా ఈరోజు పార్టీ తరఫున వేసిన కాంగ్రెస్ 420 హామీల బుక్లెట్ ని అందించినం. పార్లమెంటు వారిగా తెలంగాణ భవన్లో సన్నాహక సమావేశాలు జరుగుతాయి. ఆ తర్వాత అసెంబ్లీల వారీగా సన్నాహక సమావేశాలు జరుగుతాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రాజకీయాలకు ఆగడాలకు పాటుపడుతుంది. తుంగతుర్తి లాంటి చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మా పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారు. వీటిని ప్రజాస్వామికంగా ఎదుర్కొంటామన్నారు.

**బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలి**

తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలి. తెలంగాణ హక్కుల పైన తెలంగాణ సమస్యల పైన బలంగా పోరాడ గలిగేది బలంగా కలిసి చేయగలిగేది టిఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ బలం తెలంగాణ గళం తెలంగాణ దళం బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ కోసం పేగులు తెగేలా పోరాడగలిగేది మా పార్టీ. తెలంగాణ రాష్ట్రానికి బలమైన నాయకుడు కేసీఆర్. ఆయన వల్లనే తెలంగాణ రాష్ట్రానికి ఒక అస్తిత్వం గౌరవం వచ్చింది. ఉద్యమ కాలం నుంచి చేసిన విస్తృతమైన ప్రయత్నాల వల్లనే దేశవ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు వచ్చిందన్నారు.

**ఢిల్లీలో తెలంగాణ ఉనికి ఉంటుందా?**

తెలంగాణ రైతుల ధాన్యం కొననప్పుడు సింగరేణి ప్రైవేట్ పరంచేస్తాం అన్నప్పుడు ప్రతిసారి తెలంగాణ కోసం కొట్లాడింది మా పార్టీ ఎంపీలు. జాతీయ పార్టీ ఎంపీలకు తెలంగాణ పైన ప్రత్యేక గౌరవం ప్రేమ ఉండదు. ఏ రోజైనా జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ తెలంగాణ కోసం పార్లమెంట్లో మాట్లాడారా. తెలంగాణ పునర్విభజన హామీల నుంచి ఐటిఐఆర్ వంటి వాటి గురించి రాహుల్ గాంధీ మాట్లాడరు. తెలంగాణ పార్టీకి బలం లేకపోతే పార్లమెంట్లో తెలంగాణ దళం లేకుంటే పార్లమెంట్లో తెలంగాణ గళం లేకుంటే ఢిల్లీలో తెలంగాణ ఉనికి ఉంటుందా? ఒకరోజు అసెంబ్లీలో తెలంగాణకు నిషేధించినట్టే మన పార్టీ ఎంపీలు లేకుంటే ఢిల్లీ పార్లమెంటులో తెలంగాణ నిషేధించబడుతుందన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎన్నడైన ఒక్కరోజైనా తెలంగాణ అనే పదం వినిపించిందా? ఢిల్లీలోని రాహుల్ గాంధీ నరేంద్ర మోడీకితెలంగాణ అవసరం లేదు. తెలంగాణకు అన్యాయం జరిగినప్పుడు కేంద్రంతో నిలబడేది కలబడేది మాట్లాడేది టిఆర్ఎస్ పార్టీ మాత్రమే. గత లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపితో పనిచేసినట్టే మరోసారి అంతర్గతంగా అవగాహనకు వచ్చినట్టున్నారని పేర్కొన్నారు.



**ఆత్మ పరిశీలన చేసుకుంటం**

మొన్న ఎన్నికల సందర్భంగా జరిగిన చిన్నచిన్న పొరపాటులను సవరించుకుంటం ఆత్మ పరిశీలన చేసుకుంటం. తెలంగాణలో అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చింది. ఎన్నికల హామీలు ఎత్తగొట్టేందుకు శ్వేత పత్రాలు. ప్రజల దృష్టి మళ్లించే దిగజారుడు రాజకీయాలు చేస్తుంది. తెలంగాణ ప్రజలు ఇవన్నీ కూడా వారు ఇచ్చిన 42 0హామీలను పక్కనపెట్టి డ్రామాలాడుతున్నారు. రైతుబంధు రాకపోవడం పైన ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. చేయాల్సిన వి చేయకుండా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. అబద్ధాలు ఆధారంగా ఎన్నికలు గెలిచి.. అబద్ధాలతో పరిపాలన చేస్తామంటున్నారని మండిపడ్డారు.

**వైఫల్యాలుగా చిత్రీకరించే ప్రయత్నం**

వందరోజుల్లో హామీలు అమలు చేయకుంటే బొందపెట్టే దిశగా పని చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గోబల్స్ ప్రచారాన్ని తెప్పికుంటే ప్రజలను ఓటు అడగాలని ప్రజలను కోరుతాం. తెలంగాణ సాధించిన విజయాలను వైఫల్యాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్. వ్యవసాయానికి వెన్నుదన్నుగా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూడా విఫలముగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం కేసీఆర్ గారి పైన వ్యతిరేకతతో తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా ప్రవర్తిస్తున్నారు. గత పది సంవత్సరాలు గా తెలంగాణను పుట్టుకతో సహా అవమానించిన నరేంద్ర మోడీనీ, భారతీయ జనతా పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో అడ్డుకుంటామని కేటీఆర్ అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily


# ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

- ఈడీ ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం
- ఎన్నికల్లో ప్రచారాన్ని అడ్డుకునేందుకే నోటీసులు
- ఈడీ నోటీసులపై సీఎం కేజ్రీవాల్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** లిక్కర్ స్కాం కేసులో ఈడీ విచారణకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా కొట్టారు. తాను విచారణకు రావడం లేదని ఈడీకి సమాచారం ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన సమయం చూస్తే తనను 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేసుకోనీయకుండా అడ్డుకునేందుకే ఇచ్చారని అర్థమవుతోందని కేజ్రీవాల్ సమాధానం ఇచ్చినట్లు ఆప్ వర్గాలు తెలిపాయి. విచారణకు సహకరించేందుకు కేజ్రీవాల్ సిద్ధంగానే ఉన్నారని, అయితే ఈడీ ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధమని ఆరోపించాయి. మోదీ ప్రభుత్వం కేజ్రీవాల్ను అరెస్ట్ చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. విచారణకు సాక్షిగా పిలుస్తున్నారా లేదంటే నిందితుడిగానా అన్న విషయాన్ని ఈడీ చెప్పడం లేదని అన్నారు. లిక్కర్ స్కామ్ వ్యవహారం అంతా ఓ బూటకమని కొట్టిపారేశారు. అరెస్ట్ అయి జైలులో ఉన్న ఆప్ నేత మనీశ్ సిసోదియా భవిష్యత్లో నిర్దోషిగా బయటపడతారని అన్నారు.ఈడీ విచారణకు గైర్హాజరు అవుతున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించడాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. తాను అవినీతికి పాల్పడ్డ విషయాన్ని ఎలా కప్పిపుచ్చుకోవాలో తెలియక కేజ్రీవాల్ ఆందోళన చెందుతున్నారని బీజేపీ నేత గౌరవ్ భాటియా ఎద్దేవా చేశారు. తప్పు చేయకపోతే ఈడీ విచారణ నుంచి తప్పించుకోవాల్సిన అవసరం ఏముందని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రశ్నించారు. కేజ్రీవాల్కు ఇప్పటివరకు మూడుసార్లు సమన్లు పంపింది ఈడీ. గతంలో రెండుసార్లు కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. బీజేపీ చెబితేనే ఈడీ నోటీసులు పంపించిందని అప్పుడు కేజ్రీవాల్ ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేయనీయకుండా అడ్డుకునేందుకు నోటీసులు ఇచ్చారని అప్పుడు కూడా అన్నారు. నోటీసులను ఉపసంహరించుకోవాలని సైతం డిమాండ్ చేశారు.

# 'అమర రాజా' సంపూర్ణ సహకారం

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**

తెలంగాణ పారిశ్రామికాభివృద్ధి పథంలో అమర రాజా కంపెనీ కీలక భాగస్వామి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల పై బుధవారం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో అమర్ రాజా కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో అమర్‌రాజా కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ ఈ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ లాంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ (ఏఆర్ఈ అండ్ఎం) భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్, మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ), లిథియం అయాన్ బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్‌లోని ఇపాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర రాజా ఎనర్జీ అండ్‌మొబిలిటీ ఛైర్మన్ అండ్‌మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# బీసీ ల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో కల్పనలో కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ పనితీరుని, ప్రస్తుతం ఉన్న గురుకుల విద్యాలయాలు, బీసీ కార్పొరేషన్ రుణాలు , ఆత్మగౌరవ భవనాలు, ఫెడరేషన్లకు సంబంధించిన అనేక విషయాలను ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. సంక్షేమాన్ని ప్రజలకు అందించడం ఒక అదృష్టంగా భావించి అధికారులందరూ బీసీల సమగ్రాభివృద్ధి కోసం, నిరుపేదలైన బీసీ ప్రజల సంక్షేమం, వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం కోసం నిబద్ధతతో పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించడానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. బీసీ సంక్షేమ శాఖలోని హాస్టల్లో విద్యార్థుల సంఖ్య , అవసరమైన నిధులు , వసతుల గురించి, రాష్ట్రం లోని స్టడీ సర్కిళ్లలో ఇస్తున్న కోచింగ్ గురించి ఈ సమావేశంలో సమీక్షించారు. గురుకుల పాఠశాలల పనితీరు, విద్యార్థులు సాధిస్తున్న ఉత్తీర్ణత శాతం గురించి మంత్రి సమీక్షించారు. బుధవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అడిషనల్ సెక్రెటరీ పద్మ, ఎంబీసీ సీఈవో అలోక్ కుమార్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు, చంద్రశేఖర్, సంధ్య, విమల, శ్రీనివాస్ రెడ్డి , మద్దిలేటి, మంజుల, ఉదయ్ ప్రకాశ్, తిరుపతి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

- ఐఏఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేసిన గంటల వ్యవధిలోనే..
- 23 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**




తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో ప్రధాన ఐఏఎస్ అధికారుల బదిలీల జరిగిన రోజునే జరగడం గమనార్హం. అయితే.. టెక్నికల్ సర్వీసెస్ అదనపు డీజీగా వి.వి.శ్రీనివాసరావు. డీఐజీ కోఆర్డినేషన్‌గా గజారావు భూపాల్. ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీగా రెమా రాజేశ్వరి. రామగుండం సీపీగా ఎల్.ఎస్.చౌహాన్, మల్టీజోన్7 డీఐజీగా జోయల్ డేవిస్.. మల్కాజ్‌గిరి డీసీపీగా పద్మజ, నిర్మల్ ఎస్పీగా జానకీ షర్మిల. సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా జానకీ ధరావత్. ఖమ్మం సీపీగా సునీల్ దత్. సీఐడీ ఎస్పీగా రాజేంద్రప్రసాద్. ట్రాన్స్‌కో ఎస్పీగా ఉదయ్‌కుమార్‌రెడ్డి లను నియమించగా.. ఆదిలాబాద్ ఎస్పీగా గౌష ఆలం మాదాపూర్ డీసీపీగా వినిత్. ములుగు ఎస్పీగా శబరీష్. మేడ్చల్ డీసీపీగా నితికాపంత్. సిద్దిపేట ఎస్పీగా బి.అనురాధ. ఎల్బీనగర్ డీసీపీగా ప్రవీణ్‌కుమార్. భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా రోహిత్‌రాజు. మెదక్ ఎస్పీగా బాలస్వామి. జయశంకర్ భూపాలపల్లి ఓఎస్డీగా అశోక్‌కుమార్. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా ఆర్. వెంకటేశ్వరులు. రాజేంద్రనగర్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్ లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది





# హిందూ దేవుళ్లంటే ఒవైసీకి చులకన

- అందుకే నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు
- అయోధ్య విగ్రహప్రతిష్ఠపై వివాదం చేసేందుకు కుట్ర
- ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకే కుట్రలు
- బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అయోధ్యలో ఈనెల 22న అంగరంగ వైభవంగా జరగబోయే రామ మందిర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అందులో భాగంగా 500 ఏళ్లపాటు ఖురాన్ చదివిన ప్రదేశం మనకు కాకుండా పోతుంటే మీ గుండెల్లో బాధ లేదా? అంటూ ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను ఈరోజు ఉదయం కరీంనగర్ లోని చైతన్యపురిలో ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి ఇండ్లకు వెళ్లి స్వయంగా శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే దివ్యమైన, భవ్యమైన రామ మందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు ఆరోజు సాయంత్రం ప్రతి హిందువు తమ తమ ఇండ్లల్లో దీపాలు వెలిగించాలని కోరారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందిస్తూ.. "దేశవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు సైతం రామ మందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించిన దాఖలాల్లేవు. రాజకీయాలకు అతీతంగా రామ మందిర నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఒక్క హిందువు తమ వంతు సాయం చేసి అద్భుతమైన రామ మందిరాన్ని నిర్మించుకున్నారు. ఈనెల 22న జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు.

దీనిని జీర్ణించుకోలేని ఒవైసీ ఈ కార్యక్రమాన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు" అని పేర్కొన్నారు. "ముస్లిం సమాజంపై ఎంఐఎం క్రమక్రమంగా పట్టు కోల్పోతోంది. సుప్రీం కోర్టు తీర్పును కొందరు ముస్లిం మత పెద్దలు మద్దతిస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఒవైసీ ఎంఐఎం పార్టీ స్వలాభం కోసం యువతను రెచ్చగొడుతున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ కార్యక్రమం బీజేపీకి సంబంధించినది కాదనే విషయాన్ని ఒవైసీ గుర్తుంచుకోవాలని అన్నారు.

"దేశ అత్యున్నత న్యాయ స్థానం తీర్పును వ్యతిరేకించేలా ఒవైసీ వ్యాఖ్యానించడం సిగ్గు చేటు. ఎంఐఎం నేతలకు కోర్టులు, చట్టాలు, దేశం, దేశభక్తులు, హిందూ సమాజం, హిందూ దేవుళ్లంటే గౌరవం లేదు. చులకన భావంతో చూసే దుర్మార్గమైన పార్టీ. ఎంఐఎం వంటి పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా. ఒవైసీ వ్యాఖ్యలను ఎవరూ పట్టించుకోవద్దు" అని కోరారు. బీజేపీ ప్రభుత్వం మసీదులను లాక్కోవచ్చంటూ ఒవైసీ వ్యాఖ్యానించడాన్ని బండి సంజయ్ (Bandi Sanjay) ఖండించారు. "బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్ని మసీదులను లాక్కుందో, కూల్చిందో ఒవైసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీది '2024' పాలన..

- బీఆర్ఎస్‌ది '420' పాలన
- పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నెలరోజులే దాటినా.. పరిపాలనలో మార్పు కనిపిస్తోందని, పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ది '2024' పాలన అని.. బీఆర్ఎస్‌దే '420' పాలన అన్నారు. గడిచిన పదేండ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, రాష్ట్రాన్ని దోచుకొని ఇంకా ప్రభుత్వం విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనం చేసిన '420' లు .. నేడు '420' ల పేరిట బుక్స్‌విడుదల చేయడం హాస్యాస్పదం అన్నారు. అధికారం పోయినా.. అహంకారం తగ్గని వారికి.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కనుమరుగు చేస్తారని రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. ఇచ్చిన మాట మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని, వికారాబాద్ నియోజకవర్గం లో స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ నేతత్వంలోని అభివృద్ధి జరుగుతుందని రఘువీర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయండి

- పదకొండేండ్లుగా ఎక్కడి సమస్యలక్కడే ఉన్నయ్..
- ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తేల్చండి
- సీఎం రేవంత్‌కు విన్నవించిన పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓయూ, కాకతీయ, తెలంగాణ తదితర యూనివర్సిటీల్లో నియామకాలు లేక తీవ్రమైన సమస్యలు స్టూడెంట్లు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే భర్తీ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ పరిశోధక విద్యార్థి చనగాని దయాకర్‌సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన టీపీసీసీ సమావేశంలో సీఎంను కలిసి పలు సమస్యలు వివరించారు. విద్యార్థుల తరపున సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2012 లో అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ప్రభుత్వ యూనివర్సిటీ లకు అధ్యాపక పోస్టులు భర్తీ చేశారని గుర్తుచేశారు. అప్పటి నుంచి 11 ఏండ్లుగా భర్తీ చేయలేదని చెప్పారు. ప్రైవేట్‌యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల పై విధివిధానాలు ప్రకటించాలని కోరారు. ప్రభుత్వ, ఎయిడెడ్‌డిగ్రీ, ఇంటర్, కాలేజీలు పూర్తిగా ప్రైవేట్ మేనేజ్మెంట్ తో కాలేజీలు ఆస్తులు ప్రవేట్ పరం కావడంతో వందల కోట్ల ఆస్తులు ప్రైవేట్‌వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారని వాపోయారు. వెంటనే ప్రభుత్వం వాటిపై విచారణ జరపాలని సీఎంను దయాకర్ కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# సంక్రాంతి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

- స్కూల్స్‌కు జనవరి 12 నుంచి 17 వరకు..
- కాలేజీలకు 13 నుంచి 16 వరకు హాలిడేస్
- ప్రైవేట్ విద్యాసంస్థలు క్లాసులు నిర్వహించొద్దని హెచ్చరిక




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ సర్కార్ సంక్రాంతి పండుగకు సంబంధించి అధికారికంగా పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జనవరి 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉంటాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ క్రమంలోనే మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సెలవులు వర్తిస్తాయని వెల్లడించింది. సంక్రాంతి సెలువులు జనవరి 12న తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.. మరుసటి రోజు రెండో శనివారం, తర్వాత 14 ఆదివారం భోగి పండుగ కాగా.. 15వ తేదీ సోమవారం సంక్రాంతి పర్వదిన వస్తోంది. ఇక, 16వ తేదీన కనుమ పండగ ఉంది.. కాగా, 17వ తేదీన ప్రభుత్వం పాఠశాలలకు అదనంగా సెలవు ఇచ్చింది. దీంతో ఆరు రోజుల పాటు స్కూల్స్‌కు హాలీడేస్ వస్తున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థలు సిలబస్ పేరిట పండుగ హాలీడేస్‌లలో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ తెలిపింది. కాగా జనవరి 25న ఆదివారం, 26 రిపబ్లిక్ డే వరుస సెలవులు కూడా రాబోతున్నాయి. ఇక, ఇంటర్మీడియట్ బోర్డు సైతం సంక్రాంతి పండగకు సంబంధిచి సెలవులను ప్రకటించింది. జనవరి 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉంటాయని తెలిపింది. కేవలం నాలుగు రోజులు మాత్రమే పండగకు సెలవులు మంజూరు చేసింది. ఇందులో 13వ తేదీ రెండో శనివారం కాగా, 14న భోగి, 15న మకర సంక్రాంతి పండగా ఉండగా, 16వ తేదీన కనుమ పండగను జరుపుకోనున్నారు.. ఇక, 17వ తేదీ నుంచి విద్యార్థులు తిరిగి కాలేజీలకు రావాల్సిందేనని ఇంటర్మీడియట్ బోర్డు చెప్పింది.



# రాష్ట్రవ్యాప్తంగా లారీ డ్రైవర్ల నిరసనలు

- హిట్ అండ్ రన్ కేసు కొత్త నిబంధనలు
- ఉపసంహరించుకోవాలంటూ ఆందోళన
- వాహనదారులకు పెట్రోల్ కొరత

**విశాలభారతి,హైదరాబాద్:**

న్యాయ సంహిత రోడ్ యాక్సిడెంట్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారతీయ ప్రైవేట్ మజ్దూర్ మహా సంఘ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఐఆర్డీఏ పెంచిన వాహన బీమాను 50 శాతం తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్లో భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ఆధ్వర్యంలో ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు ధర్నా చేశారు. కొత్త చట్టం బిల్లును కాల్చివేశారు.కేంద్ర ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేస్తామని చెప్పింది కానీ, నేడు డ్రైవర్లకు వ్యతిరేకంగా చట్టాన్ని తీసుకొచ్చిందని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ఆరోపించారు. కొత్త వాహన చట్టం ప్రకారం డ్రైవర్లకు రూ.7 లక్షల జరిమానా, 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తామని కేంద్రం అంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ డ్రైవర్ కూడా కావాలని యాక్సిడెంట్ చేయరన్నారు. ప్రమాదంలో చనిపోయిన డ్రైవర్లకు సరిగ్గా బీమా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టంలో మార్పులు చేసిన తర్వాతే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

'కేంద్ర ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేస్తామని చెప్పి, ఇవాళ చట్టాలను మార్పు చేస్తూ న్యాయ సంహిత రోడ్ యాక్సిడెంట్ బిల్లుపై చర్చించారు. దీనివల్ల డ్రైవర్లు ఏదైనా ప్రమాదానికి కారకులై, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా అక్కడి నుంచి వెళితే హిట్ అండ్ రన్ కేసుగా డ్రైవర్లకు రూ.7 లక్షల జరిమానా, 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్షా పార్లమెంట్లో ప్రకటించారు. దీనిని భారతీయ ప్రైవేట్ మజ్దూర్ మహా సంఘ్ వ్యతిరేకిస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్షాతో చర్చలు జరిగిన తర్వాత లారీ డ్రైవర్ల సమ్మె విరమణపై స్పష్టత ఇస్తాం' రవిశంకర్ , భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ప్రధాన కార్యదర్శిమరోవైపు హిట్ అండ్ రన్ కేసులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా ఖమ్మం జిల్లా మధిరలో లారీ డ్రైవర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా మధిర డివిజన్ లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు మధిర వైఎస్ఆర్ సర్కిల్లో పెద్ద ఎత్తున లారీ డ్రైవర్లు, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న హిట్ అండ్ రన్ కేసులో రూ.7 లక్షల జరిమానా, పదేళ్ల జైలు శిక్షను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లారీ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

# గవర్నర్ నిర్ణయంపై హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్

- నామినేట్ చేసిన ఎమ్మెల్సీలను గవర్నర్ తిరస్కరణ
- గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని పిటిషన్ లో వ్యాఖ్య
- సీజే ధర్మాసనంలో శుక్రవారం విచారణ



**విశాలభారతి,హైదరాబాద్:** ప్రభుత్వం నామినేట్ చేసిన ఎమ్మెల్సీలను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో దాఖలైన పిటిషన్ శుక్రవారం విచారణకు రానుంది. గవర్నర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా గత జులైలో మంత్రిమండలి తీర్మానం చేసింది. మంత్రిమండలి నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించింది. మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని దాసోజ్ శ్రవణ్, కుర్రా సత్యనారాయణలు దాఖలు చేసిన పిటిషన్లో పేర్కొన్నారు. గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై సీజే ధర్మాసనంలో శుక్రవారం వాదనలు జరగనున్నాయి.గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, బీఆర్ఎస్ మంత్రి మండలి సిఫారసు చేసిన నామినేటెడ్ ఎమ్మెల్సీల పేర్లను గతంలో తిరస్కరించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కింద దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణల అభ్యర్థిత్వాలను ఆమోదించాల్సిందిగా కోరగా ఆ సిఫారసులను తమిళిసై రిజెక్ట్ చేశారు. సర్వీస్ సెక్టార్‌లో వీరు ఎలాంటి సేవలు చేయలేదని, ఈ కోటా కింద వీరిని నామినేట్ చేయడం కుదరదని స్పష్టం చేశారు. సాహిత్యం, శాస్త్ర సాంకేతిక రంగం, కళలు, సహకార ఉద్యమం, సామాజిక సేవలో ఈ ఇద్దరికి ఎలాంటి ప్రత్యేకతలు లేవని ఆర్టికల్ 171(5) అర్హతలు సరిపోవని తమిళిసై పేర్కొన్నారు. నామినేటెడ్ కోటా కింద సిఫార్సు చేసిన ఎమ్మెల్సీలకు తగిన అర్హతలు లేవని తెలిపారు. అర్హతలు లేకుండా నామినేట్ చేయడం తగదన్న గవర్నర్ అర్హతలు ఉన్న ఎంతో మంది ప్రముఖులు రాష్ట్రంలో ఉన్నారన్నారు. అర్హులను పరిగణలోకి తీసుకోకుండా రాజకీయాలతో సంబంధం ఉన్న వారి పేర్లు సిఫార్సు చేయడం తగదని హితవు పలికారు. ఎమ్మెల్సీలుగా ఎవరిని నామినేట్ చేయకూడదో ప్రజాప్రాతినిధ్య చట్టంలో స్పష్టంగా ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిఫార్సు చేసిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ అనర్హత కిందకు రారని చెప్పేలా ఇంటెలిజెన్స్ సహా ఏ ఇతర సంస్థల నివేదికలు లేవని తెలిపారు. మంత్రివర్గ సిఫారసుతో అన్ని అంశాలను జత చేయలేదన్నారు. ఈ క్రమంలోనే ఈ ఇద్దరి పేర్లను ఆమోదిస్తే ఆయా రంగాల్లో ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం ఉన్న వారికి గుర్తింపు లభించబోదన్నారు. సరైన వ్యక్తులకు అవకాశాలను నిరాకరించినట్లవుతుందని వ్యాఖ్యానించారు. రాజకీయాలతో సంబంధం ఉన్న వారి పేర్లను తిరస్కరించాలని అప్పటి మంత్రి మండలి, కేసీఆర్‌కు గవర్నర్ సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్





# గత పాలకుల అభివృద్ధి శిలా ఫలకాలకే పరిమితం

- ట్యాంకులు ఫుల్ నీళ్లు నిల్
- శిలాఫలకాలపైనే అభివృద్ధి
- ఏ గ్రామాల్లో అభివృద్ధి జరగలేదు
- పలు శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- చిట్యాల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తాళ్ల వెల్లంల గ్రామంలో ప్రభుత్వ భూములు కబ్జాయితున్నాయని గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు చెప్పిన అధికారులు వినలేదని ఇప్పటికైనా ఫినిషింగ్ వేయించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. గుండ్రంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 574 లో వాక్స్ భూమిని కబ్జా కోరల నుండి కాపాడాలని కోరగా ఎమ్మార్వో దశరథ స్పందిస్తూ కచ్చితంగా ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూస్తామని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ లో వోల్టేజీ సమస్యలను పరిష్కరించాలని, అలాగే వట్టి మర్తి గ్రామంలో ఇండ్ల మీద నుండి ప్రమాదకరంగా ఉన్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గత పాలకుల అభివృద్ధి శిలా ఫలకాలకే పరిమితమైందని మిషన్ భగీరథ ట్యాంకులు ఫుల్ కానీ అందులో నీళ్లు నిల్ అన్నట్టుగానే పరిపాలన చేశారని,గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదన్నారు. పేరుకు శిలాఫలకాలతో అభివృద్ధి చూపించి బిల్లులు తీసుకున్నారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి అంటే సిస్టం బ్రేక్ చేయడం కాదని సిస్టం ని ఎస్టాబ్లిష్మెంట్ చేయడమని అన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారుల అని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు పనితీరు ప్రజల మెప్పు పొందే విధంగా ఉండాలని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఉండొద్దన్నారు. జిల్లాకే ఒక రోల్ మోడల్ గా అధికారులు వారి పనితీరు పర్యవేక్షణ సంక్షేమ పథకాల అమలు నిర్వహించే విధంగా ఉండాలన్నారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ట్యాంకులు కట్టారు కానీ నల్లాలు వేయకుండా నీళ్లు రాకుండా సిసి రోడ్లను ధ్వంసం చేసి ప్రజలను ఇబ్బందికి గురి చేయడం పట్ల అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నిధులు తీసుకురావడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఏ విధంగా అభివృద్ధి చేయాలి ఎలా చేస్తే బాగుంటుంది సమస్యలు వాటి పరిష్కారానికి సూచనలు వంటివి నా దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా పరిష్కరించి అభివృద్ధి చేసుకుందామన్నారు. చిట్యాల నేరడ డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని పెండింగ్లో ఉన్న పనులు సమస్యలనీ నా దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా పొరపాట్లు చేయడం వల్ల ఎన్నో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వ అధికారులు స్వేచ్ఛగా పనిచేసుకునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా అధికారులు పనిచేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకి ఎంపీపీ, సర్పంచులు ఎంపీటీసీలు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్,మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీడీవో లాజర్, ఎమ్మార్వో దశరథ,జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రామిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఆరు గ్యారంటీలు

**- ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య**

**షాబాద్, విశాల భారతి:** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందని ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడ నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యారంటీ పథకాల అమలుకు రాష్ట్ర సంపాదన పెంచి, నిజమైన అర్హులకు పథకాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రములలోని విధ గ్రామాల ప్రజలు తదితరులున్నారు.



# ఇంటింటికీ చేరుతున్న శ్రీరామ అక్షింతలు

**ముద్దెంగూడ ఉపసర్పంచ్ సామ ప్రతాప్ రెడ్డి**

**షాబాద్, విశాల భారతి:** అయోధ్య రామందిరం అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు ముద్దెంగూడ ఉపసర్పంచ్ సామ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని హనుమాన్ దేవాయంలో అక్షింతలను తీసుకెళ్తున్న రామభక్తులు, స్థానికులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఇంటింటికీ అక్షింతల పంపణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 15 వరకు గడప గడపకు అయోధ్య అక్షింతలు చెరవేయనున్నట్లు తెలిపారు. అయోధ్యలో ఆలయ నిర్మాణం హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**చిట్యాల,విశాలభారతి:**
దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 193 జయంతిని చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిట్యాల ఎస్ఐ ఇరుగు రవికుమార్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సావిత్రిబాయి అడ పిల్లల చదువు కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. హెచ్.ఎం కె కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆమె సాధించిన మహిళ సాధికారక మరియు మహిళ సాక్షరత లను గుర్తు చేస్తూ అందరూ ఆమె మార్గాన్ని అనుసరించా లని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, రాధిక, రేవతి ,ఇందిర, కవిత, సైదులు,శైలజ, వనజ, మంజుల,శిక్షణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి వ్యక్తి మృతి

**- హాస్పిటల్ ముందు బంధువుల ఆందోళన**



**మేడిపల్లి, విశాల భారతి:** మేడిపల్లి శ్రీకర హాస్పటల్ లో వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది .బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండమడుగు గ్రామం బీబీనగర్ కు చెందిన మండల వెంకటేష్ గౌడ్ ( 45). భార్య వైష్ణవి వీరికి ఇద్దరు పిల్లలు. వెంకటేష్ కొండమడుగులో ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్నాడు. గత నెల 30న వెంకటేష్ కు ఆక్సిడెంట్ అవ్వడంతో స్టార్ ఇన్సూరెన్స్ ఉందని పిర్జాదిగూడ శ్రీకర హాస్పటల్ కు వైద్యం కోసం వచ్చారు. అడ్మిట్ చేసుకొని వైద్యులు చికిత్స నిర్వహించారు. అప్పటినుండే కోమాలో ఉండి మంగళవారం మాట్లాడడంతో బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. అదే రోజు రాత్రి వెంకటేష్ మృతి చెందారని హాస్పటల్ సిబ్బంది తెలపడంతో ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా మృతి చెందారని బంధువులు హాస్పటల్ వద్ద ఆందోళనకు దిగారు. యాజమాన్యం వైద్యం అందించిన వైద్యులు వివరణ ఇవ్వాలని బంధువులు హాస్పటల్ ముందు బైఠాయించారు. స్థానిక పోలీసులు చేరుకొని యాజమాన్యానికి వర్తప్పలుకుతున్నారని తమకు న్యాయం చేయాలని బంధువులు కోరుతున్నారు.



# ఆర్టీసీ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**ఆర్మూర్,విశాల భారతి:** నందిపేట్ మండల కేంద్రం లోని పలు సమస్యలను పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నందిపేట్ లోని ఆర్టీసీ డిపో స్థలాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్, మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులను అడిగి సమస్యల గురించి పూర్తిగా తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిపేట్ లో ఆర్టీసీ డిపో కోసం ప్రజలు ఇచ్చిన కోట్ల రూపాయల విలువైన స్థలంలో డిపో ఏర్పాటు కాకపోగా పూర్తిగా దుర్వినియోగంగా మారిందని అన్నారు. దీనిని క్రీడా ప్రాంగణంగా ఉపయోగపడేలా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. సామాన్యునికి విద్య వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే తన ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాంబారు వాణి తిరుపతి, ఎంపీటీసీ పెయింటర్ రాజు, వార్డు సభ్యులు మన్సూర్ భూమేష్ బిజెపి మండల అధ్యక్షులు భూతం సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పర్వతాపూర్లో శ్రీరాముడి అక్షింతల పంపిణీ

- జనవరి 15 వరకు ఇంటింటికీ అందజేయాలి
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమందిరం నిర్మాణం నెరవేరుతోందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్అన్నారు. పర్వతాపూర్ స్పాంజిల్లా గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం రాత్రి అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ అక్షింతల పంపిణీ కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకలో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్మాట్లాడుతూ.. జనవరి 22న బాలరామును విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలోని ప్రతీ ఇంటికి అయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతల పంపిణీ చేపడుతున్నారన్నారు. జనవరి 15 వరకు ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేయాలన్నారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన తర్వాత అక్షింతలు తలపై వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# 26 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

- ఫైనాన్స్ మెంబర్ సెక్రటరీగా స్మితా సభర్వాల్
- ఇరిగేషన్ సెక్రటరీగా రాహుల్ బొజ్జా
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో మరోసారి భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఏకంగా 26 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాహుల్ బొజ్జాను సాగు నీటి శాఖ కార్యదర్శిగా నియామకం చేస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు ఇచ్చారు. పురావస్తు శాఖ డైరెక్టర్గా భారతి హొళికేరి, ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా స్మితా సభర్వాల్, బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా బుర్రా వెంకటేశం, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కా బదిలీపై వెళ్లారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా కె.శశాంకను నియమించారు.

**26 మంది ఐఏఎస్ అధికారుల బదిలీల వివరాలు :**

సాగునీటిశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా నియామకం
ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శి స్మితా సభర్వాల్
పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొళికేరి
బీసీ సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం
గనులశాఖ ముఖ్యకార్యదర్శి మహేశ్ దత్ ఎక్కా
ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్
జీఏడీ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు
ఆయుష్ డైరెక్టర్ ఎం.ప్రశాంతి
రంగారెడ్డి కలెక్టర్ కె.శశాంక
నల్గొండ కలెక్టర్ హరిచందన
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
పాడిపరిశ్రమ అభివృద్ధి సమాఖ్య డైరెక్టర్ చిట్టెం లక్ష్మి
పంచాయతీ రాజ్, ఆర్డీ కార్యదర్శి సందీప్ సుల్తానియా
ఫైనాన్స్, ప్లానింగ్ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్
పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య డైరెక్టర్ చిట్టెం లక్ష్మి
కార్మిక శాఖ కార్యదర్శి కృష్ణ ఆదిత్య
పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాశ్
మైనార్టీ గురుకులాల సొసైటీ కార్యదర్శి ఎ.ఎం. ఖానమ్
టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ ఆర్.వి. కర్ణన్
సీఎంవో జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ

# ఉరివేసుకుని రైతు ఆత్మహత్య

- ఆస్తి పంపకం విషయంలో తల్లితో గోడవ
- చెట్టుకు ఉరివేసుకున్న రైతు



**షాబాద్, విశాల భారతి:** ఆస్తి పంపకం విషయంలో తల్లితో గోడవపడి ఓ రైతు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేస్తున్న సంఘటన షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. షాబాద్ ఎస్ఐ మహేశ్వర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అంతారం గ్రామానికి చెందిన జట్ట మహేష్ కుమార్ (35) జనవరి 2వ తేదిన తల్లితో ఆస్తి పంపకం విషయంలో గొడవ జరింది. దీంతో మనస్తాపానికి గురైన మహేష్ తన వ్యవసాయ పొలంలో ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# నేడు మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించనున్న ఏపీ సీఎం జగన్

- ఇటీవల కేసీఆర్‌కు తుంటి ఎముక ఆపరేషన్
- ప్రస్తుతం తన నివాసంలో కేసీఆర్ విశ్రాంతి

**విశాలభారతి,హైదరాబాద్:**
ఇటీవల తుంటి ఎముకకు శస్త్రచికిత్స చేయించుకొని కోలుకుంటున్న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి గురువారం కలవనున్నారు. నేడు ఉదయం విజయవాడ నుంచి హైదరాబాద్ రానున్న జగన్, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లనున్నారు. అనంతరం ఆయనను పరామర్శించనున్నారు. ప్రస్తుతం కేసీఆర్ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్హౌజ్లో కాలు జారి పడిపోయిన కేసీఆర్ను ఇటీవల యశోద ఆసుపత్రిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సహా పలువురు పరామర్శించారు. ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 10 నిమిషాలు ఆసుపత్రిలో గడిపిన చంద్రబాబు, మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు.కేసీఆర్‌కు గాయం అయి ఆసుపత్రిలో చేరడంపై ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. కేసీఆర్ బాగుండాలని ఆకాంక్షించారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై కేటీఆర్‌కు ఫోన్ చేసి కేసీఆర్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వైద్యారోగ్య శాఖ కార్యదర్శికి ఫోన్ చేసి కేసీఆర్ ఆరోగ్యంపై అనుక్షణం రివ్యూ ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత యశోద ఆసుపత్రిలో ఉన్న మాజీ సీఎంను కలిసి పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, సినీ పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు ఆసుపత్రికి వెళ్లి కేసీఆర్ను పరామర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు అందరూ కేసీఆర్ క్షేమంగా రావాలని వేడుకున్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గత సంవత్సరం డిసెంబరు 7వ తేదీన అర్ధరాత్రి జారిపడటంతో ఎడమ తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్ష చేసిన వైద్యులు తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. అనంతరం సీనియర్ వైద్యులు నాలుగు గంటల పాటు శ్రమించి ఆపరేషన్‌ను సక్సెస్ ఫుల్‌గా పూర్తి చేశారు. ఈ క్రమంలో దాదాపు ఆరు నుంచి ఎనిమిది నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు కేసీఆర్కు సూచించారు. డిసెంబరు 15న కేసీఆర్‌ను డిశ్చార్జ్ చేసి, ప్రతి రోజు డాక్టర్లు ఆయనను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.



# ప్రజా పాలనతోనే సంక్షేమ పథకాల అమలు

**సర్పంచ్ గుర్రం సత్యనారాయణ**

**నూతనకల్ ,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం తోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతాయని ఎర్రపహాడ్ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, ఎంపీడీవో ఇందిరలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే నిరు పేదవాడికి సైతం పథకాలు అందుతాయని, ప్రతి ఒక్క అర్హత గల లబ్ధిదారుడుకి న్యాయం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అతి త్వరలో నెరవేర్చడం ఖాయమని అన్నారు.ప్రతి ఒక్క లబ్ధిదారుడు దరఖాస్తు ఫారం ను పూర్తి చేసి జిరాక్స్ ప్రతులను జతపరచి అధికారులకు అందజేసి రసీదును పొందవలెనని సూచించారు.కాగా మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గ్రామసభ నిర్వహించగా తహసిల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ కనకటి సునీత వెంకన్న లు మాట్లాడుతూ లబ్ధిదారులందరూ సరియైన ధ్రుపత్రాలను అందజేసి పథకాలకు అర్హులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్,ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు,నోడల్ అధికారులు హరికృష్ణ, సుధాకర్ రెడ్డి,డిటి శ్రీధర్ నాయక్,ఏపీవో శ్రీరాములు, ఏపీఎం కరుణాకర్, పంచాయితీ కార్యదర్శులు సత్యవతి,శ్రీనాథ్,శ్రీనివాస్, నాయకులు రామచంద్రయ్య, సుధాకర్,రవి,మహేష్,రాము లు,డాక్టర్ కృష్ణయ్య, జనార్ధన్,ఆయా శాఖల అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పాలకుర్తి,విశాలభారతి:** ప్రముఖ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67వ పుట్టిన రోజును నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. బుధవారం మండలంలోని మల్లంపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజేందర్ రెడ్డి బర్త్ డేను ఘనంగా సెలబ్రేట్ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి దేవన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు వంగాల సుధాకర్, ఎస్సీ సెల్ గ్రామ కన్వీనర్ తాళ్లపల్లి సంపత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తాళ్లపల్లి మధు మాట్లాడుతూ.. హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజల కోసం ఆసుపత్రులు, విద్యా సంస్థలు నెలకొల్పారని అన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థికంగా సాయం చేశారని అన్నారు. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు త్వరలోనే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ఇక స్థానిక ప్రజలకు సేవ చేసేందుకే తమ కోడలు యశస్వినిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తాళ్లపల్లి యేసు, వెంకన్న, చిరంజీవి, ప్రేమ్, సాయి కుమార్, సురేష్, అంజి, ప్రశాంత్, సోమయ్య, మల్లయ్య, గంగారపు సాయిలు పాల్గొన్నారు.

# డాక్టర్ రాజేందర్ రెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి
- ఘనంగా రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు
- పాలకుర్తి ఆసుపత్రికి అంబులెన్స్ బహూకరణ
- అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**పాలకుర్తి, విశాలభారతి:**

డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రముఖ వైద్యుడు, సామాజికవేత్త డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67వ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇక తన పుట్టిన రోజు సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆయన సతీమణి ఝాన్సీరెడ్డి పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ను బహూకరించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంబులెన్స్ సేవలను స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి, హనుమాండ్ల రాజా రామ్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి కుటుంబం నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే వాళ్లు ప్రజల కోసం ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు కట్టించారని అన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చి వారు ఉన్నత జీవితం గడపడానికి దోహదపడ్డారని అన్నారు. అనంతరం డాక్టర్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. జన్మదినం సందర్భంగా ప్రజల కోసం అంబులెన్స్ ను బహూకరించడం సంతృప్తినిచ్చిందని అన్నారు. ముమ్మందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, బైరు భార్గవ్, పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి

- సమస్యను గుర్తించడంలో స్థానిక ప్రజాప్రతినిధులదే ప్రధాన పాత్ర
- బిఆర్ఎస్ అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలి
- గుంటకండ జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** కెసిఆర్ పాలనలో పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి చెందాయని, అదే అభివృద్ధిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి వెనుక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. గ్రామాలలో సమస్యలను గుర్తించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక భూమిక పోషించాలన్న జగదీశ్ రెడ్డి, మీరు స్థానికంగా చేసే అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు చరిత్రగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ రెడ్డి, జడ్పిటిసి జీడి బిక్షం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు, సూర్యాపేట ఎంపీడివో శ్రీనివాస్ రావు,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన... ప్రజల వద్దకే..

- ప్రజలు అందించే ప్రతి దరఖాస్తు ని స్వీకరిస్తాం ఇంచార్జి
- ఎంపీడీవో విజయలక్ష్మి

**మునగాల,విశాలభారతి:** ప్రజాపాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామసభలో ప్రజలు అందించే ప్రతి దరఖాస్తు ని స్వీకరిస్తామని ఇంచార్జి ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం మునగాల మండల పరిధిలోని సీతానగరం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే తెల్ల కాగితంపై రాసి ఇవ్వాలని చెప్పారు. ప్రజా పాలన దరఖాస్తులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే వచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తు నింపుటలో ఏమైనా సమస్య వస్తే ప్రజా పాలన కార్యక్రమ హెల్ప్ డెస్క్ లు లేదా ప్రభుత్వ సిబ్బందిని సంప్రదించాలని అని అన్నారు. జిరాక్స్ తీయడంలో మీసేవ కేంద్రాలు అధికంగా వసూలు చేస్తే మీసేవ కేంద్రాలు మూసివేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూతకు సంబంధించిన 5 అంశాల పట్ల దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరు ఉపేందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బోగారం ఎంపీటీసీ గోగు పద్మ

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల**

**రామన్నపేట,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీలను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్విజయంగా అమలు చేస్తుండడంతో ఆకర్షితులై మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కండువా కప్పి గోగు పద్మ సత్యము కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా పనిచేస్తూ రామన్నపేట అభివృద్ధికి దోహదపడాలని ఆయన సందర్భంగా సూచించారు. గోగు పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలు చేయడం అభినందనీయమని వీటన్నిటిని అర్హులైన ప్రజలందరికీ చేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, నాయకులు జేల్లా వెంకటేష్ తదితరులున్నారు.



# పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే 'ప్రజాపాలన'

**భీమదేవరపల్లి, విశాల భారతి:** నిస్సహాయులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశంతోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన' కార్య క్రమం ప్రారంభించిందని పార్టీ నాయకులు శిఖ సురేష్ అన్నారు. మండలంలో కొత్తపల్లి గ్రామంలో బుధవారం రెండో రోజు దరఖాస్తు స్వీకరణ చేపట్టారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం దరఖాస్తుల కార్యక్రమాన్ని ఎమ్మార్వో దశరథ, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దరఖాస్తుదారుల నుండి అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందని అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మ, సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహ, ఎంపిటిసి ఏళ్ల ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ చాపల సతీష్, కార్యదర్శి శారద, మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# బేటీ బచావో బేటీ పడావో అవగాహన సదస్సు

**సూర్యాపేట, విశాలభారతి:** పాఠశాల విద్యార్థి విద్యార్థునులకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహనా ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. బుదవారం సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాలికలకు సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల పట్ల అవగాహనా కల్పించడంతో పాటు కెరిర్ గైడెన్స్, పోక్సో యాక్ట్ గురించి వివరణ, బాల్యవివాహాలపై అవగాహన, సేఫ్ టచ్ అన్సేఫ్ టచ్, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ, లింగ సమానత్వం, స్కూల్ డ్రాప్ అవుట్ హెల్ప్ లైన్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్, జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్, జూలూరి రేవతి, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# చదువుల సరస్వతి పూలే

**శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊరరామ్మూర్తి యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** మహిళల చదువుల సరస్వతి సావిత్రిబాయి పూలే అని శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మి వెంకట సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు జరిగితేనే సావిత్రిబాయి పులే ఆశయం నెరవేరుతుందని అన్నారు. మహిళల్లో నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమిష్టిగా పోరాటం చేసిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన తొలి తరం మహిళ అని అన్నారు. ప్రధానమంత్రి మోడీ మహిళా బిల్లు పెట్టారు కానీ, అది వెంటనే అమలు చేస్తే బాగుండేదని ఐదు సంవత్సరాల తర్వాత అమలు చేయడం అంటే స్త్రీలను ఐదు సంవత్సరాలు వెనకకు నెట్టినట్లే అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బాలా గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాలోజు మహేష్, చివేముల మండల అధ్యక్షులు పరసాల సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదే

- విద్యుత్ వాహనాలు పర్యావరణహితం
- ఎస్ ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత

**సూర్యాపేట, విశాలభారతి:** రానున్న భవిష్యత్తు అంతా విద్యుత్ తో నడిచే వాహనాలదే అని, ఎలక్ట్రిక్ బైక్ ల వలన పర్యావరణంకు ఎలాంటి ఇబ్బంది లేదని ఎస్ ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. సంగీత అన్నారు. బుధవారం ఖమ్మం రోడ్ లో పెట్రోల్ బంక్ ఎదురుగా ఎలక్ట్రికల్ బైక్ వాహనాల షోరూమ్ ప్రభుదేవా ఎంటర్ప్రైజెస్ ను ఆమె లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ తో నడిచే వాహనాలు వాడటం వలన ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందని, పెట్రోల్, డీజిల్ ఖర్చులు తప్పుతాయని, తద్వారా విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారు త్వరగా అభివృద్ధి చెందుతారని వివరించారు. విద్యుత్ తో నడిచే వాహనాలు కాలుష్యాన్ని వెదజల్లవని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పించి విద్యుత్ వాహనాలను విరివిగా కొనేలా ప్రోత్సాహకాలు ఇస్తున్నారని వివరించారు. ఎలక్ట్రిక్ బైక్ ల వలన ప్రమాదాలు కూడా జరగవని వెల్లడించారు. పర్యావరణం హితం తో పాటు కాలుష్య నివారణ, ముఖ్యంగా శబ్ద కాలుష్యం కూడా ఉండదన్నారు. ఇతర బైకుల లాగానే విద్యుత్ తో నడిచే బైకులు కూడా దృఢత్వం, మన్నిక తో తయారు చేస్తున్నారని, ఆయా బైకులను బట్టి ఒకసారి ఛార్జింగ్ చేస్తే 250 కిలోమీటర్లు ఏకంగా ప్రయాణించవచ్చని ఆమె వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రికల్ బైక్ లకు ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని, తమ సంస్థ 20 కి పైగా మోడల్స్ లో ఎలక్ట్రికల్ బైక్ లను అందిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పట్టణ మండల కేంద్రాల్లో తమ సంస్థ ద్వారా కొత్త షోరూంలు పెట్టడం జరుగుతుందని, దీని ద్వారా అనేకమందికి ఉపాధి కూడా లభిస్తుందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ మోటార్స్ ఈకో స్పోర్ట్స్ ఫౌండర్ లీడర్ ఎస్ రవికుమార్, సూర్యాపేట షోరూం ప్రభుదేవా ఎంటర్ప్రైజెస్ అధినేత నకిరేకంటి సైదులు గౌడ్, సేల్స్ మేనేజర్లు, సేల్స్ టీం, బిజినెస్ పార్ట్నర్స్ కారింగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బరికి బయలుదేరిన అయ్యప్పలు

**షాద్ నగర్ ,విశాలభారతి:** అయ్యప్ప మాల ధరించి 41 రోజులు కఠిన దీక్షలో ఉన్న స్వాములు ఇరుముడి ధరించి శబరిమలై బయలుదేరి వెళ్లారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో గత 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక దేవాలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమలై బయలుదేరి వెళ్లారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న స్వాములకు, భక్తులకు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ కృష్ణవేణి వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం తన అదృష్టమని ఆయన అన్నారు. అనంతరం శబరిమలై వెళుతున్న అయ్యప్ప స్వాములను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు,గ్రామస్థులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ఘనంగా పూలే జయంతి

**మేడ్చల్ , విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపాధ్యాయులు విద్యార్థులు అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసినటువంటి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారని ఆమె జీవిత విశేషాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరుగుతుందని ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు గడప నవీన్, పద్మాలత, స్వరూపదేవి, ఉమాభారతి, శ్రీదేవి, స్వరూపరాణి, మంజుల, రేణుక, సోనీ, జ్యోతి, స్వాతి, వసీం, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేదల పార్టీ

- ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని దిశా నిర్దేశం
- ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం కలిపించే బాధ్యత అందరి పై ఉంది బండి రమేష్



**కూకట్ పల్లి, విశాలభారతి:** ప్రజా పాలనలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచించారు. బుధవారం బాలానగర్ ఫతేనగర్లలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫతేనగర్ లో స్థానిక నాయకులు సమస్యల పై ఇంజనీరింగ్ అధికారి వ్యవహార శైలి బాగోలేదని ఇంచార్జి బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఏఈ పవన్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తీర్చడానికి పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలి తప్ప ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి కాదని దుయ్యబట్టారు. ఫతేనగర్ లో దరఖాస్తులు ఇప్పటివరకు ప్రజల నుంచి ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల రమేష్ ,పుష్ప రెడ్డి, సతీష్ రెడ్డి ,కొప్పి శెట్టి దినేష్ కుమార్, గూడెపు నాగరాజు, బాకీ , సునీల్ యాదవ్ ,నలిని కాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి, దీపా దాస్ మున్షి ని వ్యక్తిగత వసతి గృహం లో కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై సుదీర్ఘంగా చర్చించారు. కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో జరిగిన తీరును ఆమె బండి రమేష్ను అడిగి తెలుసుకున్నారు.



# అయోధ్య అక్షింతల శోభాయాత్ర

**మేడ్చల్, విశాలభారతి:** ఎల్లంపేట్ గ్రామంలో అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వచ్చిన పూజిత అక్షింతల శోభాయాత్ర కార్యక్రమం ఎల్లంపేట్ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఏల్లమ్మ తల్లి దేవాలయం నుండి శ్రీరాముని ఊరేంగింపు ప్రధాన విధుల్లో నుండి శ్రీ హనుమాన్ దేవాలయం వద్దకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ సర్పంచ్ వెన్నల్ల రామకృష్ణుడు, మాజీ సర్పంచ్ రేణుకా దేవి, జగన్ గౌడ్, ఉప సర్పంచ్, గోప గణేష్, వార్డ్ సభ్యులు నిరుగంటి రమేష్ యాదవ్, మమత మల్లేష్, అనురాధ, సుధాకర్, కోరుపర్తి రమేష్, శ్రీనివాస్ గౌడ్, వచుపల్లిఅర్చన శ్రీనివాస్, హేమలత మహేష్, దిలీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కూకట్ పల్లి, విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ను బుదవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, సబియా గౌసుద్దిన్, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రాములు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.



# కోదండరామ్ ను కలిసిన ఉద్యమకారులు

**కూకట్ పల్లి, విశాలభారతి:** నియోజకవర్గానికి చెందిన జేఏసీ నాయకులు ఉద్యమకారులు మంగళవారం జేఏసీ నేత ప్రొఫెసర్ కోదండరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో కోదండరామ్ ను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు విద్యా వెంకట్, ఆర్ కే. దయాసాగర్, దుంబాల శ్రీనివాసరెడ్డి, సముద్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి రాముని అక్షింతలు

**మేడిపల్లి, విశాల భారతి:** పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ పవిత్రమైన కార్యాన్ని 25వ డివిజన్లలో ని స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నివాసంలో మంగళహారతులతో అందించి,అనంతరం డివిజన్ కాలనీ పెద్దలు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి దొంతిరి హరిశంకర్ రెడ్డి పవిత్రమైన అయోధ్య శ్రీరామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. తమకు ఇచ్చిన అక్షింతలను తమ పూజ మందిరంలో పెట్టి పూజించాలని కోరారు.



# 568 కిలోల క్లోరోహైడ్రెట్ పట్టివేత

**కూకట్ పల్లి, విశాలభారతి:** కల్తీ కల్లు తయారీలో వినియోగించే క్లోరోహైడ్రెట్ ను బోయిన్ పల్లి నుండి బాలానగర్ కు తరలిస్తుండగా ఎస్టీఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. బుదవారం బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కల్లులో కలిపే మత్తు పదార్థాలను రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు నిందితుడి వద్ద నుండి 28 బ్యాగులల్లో సుమారు 568 కిలోల క్లోరో హైడ్రేట్ అనే మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నట్లు బాలానగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్ భాస్కర్ తెలిపారు. బోయిన్ పల్లి నుండి బాలానగర్ కు వస్తున్న క్రమంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కార్ లో ఈ మత్తు పదార్థాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని రాజు భాయ్ అనే వ్యక్తి వద్ద నుండి వీటిని తీసుకొని వస్తుండగా రాముగౌడ్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. నిందితుడి పైన కేసు నమోదు చేశామని, నిందితుడు తెలిపిన వివరాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వారికోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మాధవయ్య సిఐ వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విశేష అలంకరణలో అమ్మవారు


**శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోధా అమ్మవారు విశేష అలంకరణలో మెరిసి మురిశారు. ధనుర్మాస ఉత్సవాలు 18వ రోజులో భాగంగా బుధవారం దేవాలయంలో గోధ అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ చక్రవర్తుల మురలీధర్ చార్యులు రంగురంగుల గాజులు, పూలతో విశేషంగా అలంకరించి భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాల్లో 18వ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని రంగు రంగుల గాజులతో అలంకరించినట్లు తెలిపారు. అనంతరం ఆ గాజులను ఆండాళ్ గోష్టి మహిళ భక్త బృందం ఆధ్వర్యంలో సుమారు 2000 మంది భక్తులకు ఒక్కొక్కరికి డజన్ గాజుల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్టి భక్త బృందం సభ్యులు గోధా దేవి, ఉప్పల గోపాల కృష్ణయ్య, కందిమల్ల శంకర్, విజయలక్ష్మి, శ్రీరంగం రాము, మాధవి, మాడిశెట్టి విజయ్ కుమార్, హైమావతి, వల్లి, సోమలక్ష్మి, పాముల పద్మ వెంపటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ అండ్ కాలేజీలో బుధవారం సావిత్రిబాయి పూలే 93వ జన్మదిన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏటీపీ శివ శంకర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలే స్ఫూర్తితో సంఘసంస్కర్తగా, మహిళా అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. మహిళలు విద్యావంతులుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్టూడెంట్స్ సావిత్రిబాయి,జ్యోతి బాయి పూలే వేశాదారణ, వారి జీవన విధానంపై చేసిన స్కిట్లు, స్పీచెస్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్

**మేడ్చల్, విశాలభారతి:** నూతన సంవత్సరం పురస్కరించుకొని మాజీ కార్మిక శాఖ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని వారి నివాసాల్లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, నడికొప్పు నాగరాజు ముదిరాజ్. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో నిమగ్నమై ఉండాలని కోరారు.



# స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడాలి

**తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులి**

**మేడ్చల్, విశాలభారతి:** రావలకోల్ గ్రామంలోని జి పి ఆర్ సెట్టర్ మూడు లోని పార్కు స్థలాలను కొంతమంది దర్జాగా కబ్జా చేసి ఇదేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని సిపిఎం మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం వెంచర్లు చేయడం ఆహ్వానిస్తున్నాము కానీ వెంచర్లు ఏర్పాటు చేసేముందు పార్కు స్థలాలు వదలాలని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే కానీ జిపిఆర్ వెంచర్ వారు పార్కు స్థలాన్ని యదేచ్ఛగా కబ్జా చేసి అమ్మకాలు జరపడం వల్ల చిన్న పిల్లలు ఆడుకోవడానికి వృద్ధుల కాలక్షేపానికి ఆరోగ్యానికి పార్కు ముఖ్యం అలాంటి పార్కులను కబ్జా చేయడం దుర్మార్గమని ఆ వెంచర్ లో స్థలాలు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్న పలువురు యజమానులు పార్కు స్థలాలు కబ్జా చేసి ఇతరులకు అమ్మకాలు జరుపుతుంటే అధికారులు చోద్యం చూడడం సరి కాదని నరేష్ అన్నారు. రావలకోల్ పార్కు స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలని మేడ్చల్ తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు నాయకులు నరేష్. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎక్కాలదేవి కొమురయ్య, రమేష్, నాయకులు నర్సింగ్ రావు, నర్సింహా, బిర్లా శేఖర్, ప్రశాంత్ పాల్గొన్నారు.







# రాష్ట్ర మంత్రులను కలిసిన సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బుధవారం రాష్ట్ర సివిల్ సప్లై, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి సీతక్క ను కలిశారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో గల్ఫ్ కార్మికులు ఎక్కువ కాబట్టి గత ప్రభుత్వంలో రేషన్ కార్డులో వారి పేర్లను తొలగించడం వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అందువల్ల రేషన్ కార్డులో వారి పేర్లను చేర్చాలని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రులు తెలిపినట్లు ఆయన చెప్పారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ గా నియమితులై హైదరాబాద్ కి తొలిసారిగా వచ్చిన దీప్ దాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.




# ఘనంగా పూలే జయంత్యోత్సవం

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని బిక్షపతి ఎన్ క్లేవ్ లోని న్యూ గుడ్ షప్పర్డ్, చెవిటి, మూగ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిధిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం,విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్, రబ్బర్స్, పండ్లు, బిస్కెట్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళా సంఘసంస్కరణి,తొలి మహిళా ఉపాధ్యాయురాలు,పీడిత ప్రజలకు ముఖ్యంగా, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహిళ, ఉద్యమకారిణి అని అన్నారు.అంతేకాకుండా స్త్రీ విముక్తి కోసం కృషి చేసిన ధీర వనిత అన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన,గొప్ప సంఘ సంస్కర్త అయినటువంటి తన భర్త మహాత్మా పులేతో పాటు కలిసి నడిచి కష్టాలు భరించి ప్రపంచ చరిత్ర లోనే భర్తతో కలిసి నడిచిన ఆదర్శ సహచారిణి అని ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెరిసి, అధ్యాపకురాలు శ్రీదేవి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, నరాల మహేశ్వర్, రెడ్డి కౌండిన్య, నందూరి వెంకటేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.



# చౌట్ పల్లి సొసైటీలో అవిశ్వాస తీర్మానం

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి సొసైటీ చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డిపై అవిశ్వాసం పెట్టేందుకు ఏడుగురు డైరెక్టర్లు జిల్లా సహకార అధికారి సింహాచలంను బుధవారం కలిశారు. చౌట్ పల్లి సొసైటీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా ఏడుగురు డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం కాపీపై సంతకాలు చేసి జిల్లా సహకార అధికారికి అందజేశారు. ఇలా అందజేసిన వారిలో ఉపాధ్యక్షులు గడ్డం శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్లు ఏలాల శంకర్ రెడ్డి, కొమ్ముల రాజేందర్ రెడ్డి, ఏనుగు రాజేశ్వర్, ఏశాల ముత్తెన్న, నెల్ల బుచ్చన్న, బాశెట్టి గంగాధర్ ఉన్నారు.





# అయోధ్య అక్షితలు, కరపత్రాలు విరతరణ

**నారాయణఖేడ్, విశాల భారతి:** భవ్య అయోధ్య రామ మందిర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఆసేతు హిమాచలం ప్రతి ఒక్కరికి రామ మందిరం ప్రతిష్టలో పాలు పంచుకోవాలని కార్యక్రమానికి ఆహ్వానాన్ని పలుకుతూ అయోధ్య నుండి వచ్చిన స్వామివారి అక్షతలను.. కరపత్రాలను మంగల్పేట్ హనుమాన్ కాలనీ నందు సమస్త భక్తుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ మలమంచి మోహన్ జోషి పాల్గొన్నారు.

# 'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోండి

**సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్**



**సైదాపూర్, విశాల భారతి:** అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమారం సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. వంటింటి గ్యాస్ రూ. 500లకే ఇస్తామని చెప్పిన విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేయాలన్నారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రూ.5 లక్షలు అందజేయాలని, ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసరా పింఛన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని సర్పంచ్ తెలిపారు. పెన్షన్‌కు అర్హులైన కొత్త వారు మాత్రమే చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అభిలాష్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పైడిమల్ల తిరుపతి గౌడ్, బిల్ కలెక్టర్ తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జేర్రిపోతుల సందీప్ గౌడ్**



**సూర్యాపేట,విశాలభారతి:** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి 12 వ వార్డ్ లో ఈ నెల 4వ తారీకు జరగబోయే అభయ హస్తంప్రజా పాలన కార్యక్రమాన్ని వార్డ్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జేర్రిపోతుల సందీప్ గౌడ్ కోరారు. ఆరు గ్యారంటీ ల పథకాలకు ఒకటే ధరఖాస్తును నింపి సంబంధిత జిరాక్స్ లు అధికారులుకి ఇచ్చి రశీదు పొందవల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గవ్వ కృష్ణ రెడ్డీ,చెర్కుపల్లి సంజీవ,చింత వెంకన్న,బొజ్జ ఏసు, వాసంశెట్టి నగేష్, జనిమియ, రాం మూర్తి,ఉల్లెందుల మల్లేష్, గంగాధర ఎల్లయ్య, సలీం, తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ లకు వీడ్కోలు

**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై ఇతర స్టేషన్ కు వెళ్తున్న పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సూచించారు. గత ఆరు సంవత్సరాలుగా స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మొగిలి, కానిస్టేబుల్ మోహన్ లకు బుధవారం శాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం బదిలీపై వెళ్లిన పోలీస్ స్టేషన్ లో కూడా ఉత్తమ సేవలు అందించాలని, అన్ని వర్గాల మన్ననలు పొందాలని ప్రజలతో స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు, సత్యనారాయణ, కానిస్టేబుల్స్ విద్యాసాగర్, కరుణాసాగర్, రాజేష్, భాస్కర్, రమేష్, మహేందర్ రెడ్డి, సురేష్, సాంబమూర్తి, పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** కవయిత్రి, మహిళా సాధికారితకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి 193 వ జయంతి వేడుకలను మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మందమర్రి మనోవికాస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి పురస్కరించుకొని మందమర్రిలోని మనోవికాస్ పాఠశాలలో కేక్ కట్ చేసి ప్రిన్సిపాల్ సురేఖ ను బీసీ సంక్షేమ సంఘం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంవి గుణ, పట్టణ అధ్యక్షులు కొండిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రవిరాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, ఉపాధ్యక్షులు క్రాంతి, యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ పాల్గొన్నారు.





# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**షాబాద్, విశాల భారతి:** విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని షాబాద్ సర్పంచ్ సుబ్రమణ్వేశ్వరి, చేవెళ్ల పార్లమెంట్ బీఎస్పీ ఇంచార్జ్ బర్క కృష్ణయాదవ్ పేర్కొన్నారు. బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయిపూలే సమాజ అభివృద్ధికి చేసిన సేవలు నేటి తరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నేడు సమాజంలో మహిళలు విద్యనభ్యసించి అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే సావిత్రిబాయిపూలే చూపిన మార్గమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పుర్రె శ్రీశైలం, వెంకటేశ్, నర్సింహులు వెంకటేశ్, జంగయ్య, శ్రీశైలం, చందు, రవీందర్, సతీష్, రాజ తదితరులున్నారు.





# జహీరాబాద్ పార్లమెంట్ లో బిజెపి గెలుపు పక్కా

**నారాయణఖేడ్, విశాల భారతి:** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నారాయణఖేడ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానిమోడీ దేశంలో విద్యాభివృద్ధితో పాటు రైతాంగ సమస్యలను పరిష్కరించడానికి రైతులకు సక్రమంగా ఎరువులను అందించడానికి చర్యలు తీసుకోవడమే కాకుండా అనేక అంశాలలో ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా పని చేశారన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి తన అభ్యర్థిత్వానికి అధిష్ఠానం ఖరారు చేస్తుందన్నారు. అందువల్ల కేంద్రంలో బీజేపీ అవలంభించిన విధానాలతో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము గెలుపొందడానికి మార్గం సుగమంగా ఉందన్నారు. ఈనెల 22న ప్రధాని రాంమందిరాన్ని దేశ ప్రజలకు అంకితం చేస్తారన్నారు. అందువల్ల దేశ వ్యాప్తంగా బీజేపీ పవనాలు వీస్తున్నాయని, దేశంలో మరో సారి మోడీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో న్యాల కల్మాజీ జడ్పీటీసీ శివాజీపాటిల్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోహన్రెడ్డి, బీజేపీ న్యాల్కల్ మండలం అధ్యక్షులు ఏక్నాథ్పాటిల్, నాయకులు బుచ్చిరెడ్డి, కార్డిన్రెడ్డి, అప్సర్, దిల్సార్, గోవింద్రావు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# సైంధవ్' నా కెరీర్ లో ఒక బెస్ట్ ఫిల్మ్ ఖచ్చితంగా ప్రేక్షకులని అలరిస్తుంది

: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్

విక్టరీ వెంకటేష్ మైల్ స్టోన్ 75 వ చిత్రం 'సైంధవ్' వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం లో రూపొందిన ఈ యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ అన్ని ఫార్మాలిటీస్ ని పూర్తి చేసుకొని సంక్రాంతికి జనవరి 13 న గ్రాండ్ రిలీజ్ కు సిద్ధంగా ఉంది. విడుదల తేదీ సమీపిస్తున్నందున టీమ్ ప్రమోషన్స్ లో మరింత దూకుడు పెంచిది. ఈ రోజు, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పాప డ్యాన్స్ చేస్తూ తన తండ్రిని అనుకరిస్తూ చాలా ప్లజెంట్ గా ట్రైలర్ ప్రారంభమైయింది ఓ పెనింగ్ సీక్వెన్స్ తండ్రీకూతుళ్ల బంధాన్ని అద్భుతంగా ఎస్టాబ్లెస్ చేసింది. తండ్రికి తన కూతురే సర్వస్వం. కూతురుకి తండ్రి సూపర్‌హీరో. దురదృష్టవశాత్తు, ఆమెకు స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది. వ్యాధిని నయం చేసే ఇంజక్షన్ ధర 17 కోట్లు. దీంతో కథానాయకుడు తన పాత స్నేహితులను, ప్రత్యర్థులను తిరిగి కలవాలని నిర్ణయించుకుంటాడు. అతని గతం ఏమిటి? ఆర్య, నవాజుద్దీన్ సిద్ధిఖీ మొదలైన బ్యాచ్‌తో అతనికి వున్న వైలెంట్ గతం ఏమిటి? సినిమా కథాంశాన్ని గోప్యంగా ఉంచిన దర్శకుడు శైలేష్ కొలను ఎట్టకేలకు ట్రైలర్ లో ప్రజెంట్ చేశారు. ట్రైలర్‌ని బట్టి చూస్తే పాప సినిమాకి సోల్. తన కుమార్తె కోసం శాంతి మార్గంలో నడవాలని ఎంచుకున్న తండ్రి ఆమె కోసం హింసాత్మక మార్గంలో వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. దర్శకుడు కథలో రెండు ఆపోజిట్ లేయర్స్ ని మిళితం చేశాడు. ఇది ఫ్యామిలీస్ తో పాటు యాక్షన్, థ్రిల్లర్ సినిమా ప్రేమికులకు నచ్చేలా చేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. మీ అందరి సమక్షంలో ట్రైలర్ లాంచ్ చేయడం చాలా అనందంగా వుంది. ట్రైలర్ అద్భుతంగా వచ్చింది. సినిమా కూడా తప్పకుండా మీ అందరికీ బాగా నచ్చుతుంది. సంక్రాంతి రోజు సినిమా రిలీజ్ చేస్తున్నాం. ఎప్పటిలానే మీ అందరి ప్రేమ అభిమానాలు ప్రోత్సాహం కావాలి. 75వ చిత్రంగా 'సైంధవ్' లాంటి సినిమా చేయడం అదృష్టంగా బావిస్తున్నాను. దర్శకుడు, డీవోపీ, మ్యూజిక్ డైరెక్టర్ మా టీం అంత అద్భుతంగా వర్క్ చేశారు. మా నిర్మాతలు సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. న్యూ ఏజ్ యాక్షన్ థ్రిల్లర్ చేయాలని ఎప్పటి నుంచో వుండేది. 'సైంధవ్' మంచి ఎమోషన్ తో న్యూ ఏజ్ యాక్షన్ తో ఫాస్ట్ పేస్డ్ ఫిలిం. తప్పకుండా మీ అందరికి నచ్చుతుంది. 15 నిమిషం నుంచే ప్రేక్షకులు సినిమాలో ఇన్వాల్ అవుతారు. సైంధవ్ ప్రేక్షకులు డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. 'సైంధవ్' నా కెరీర్ లో ఒక బెస్ట్ ఫిల్మ్. సంక్రాంతికి రియల్ ట్రీట్. తప్పకుండా అందరినీ అలరిస్తుంది'' అన్నారు.

## లావణ్య త్రిపాఠీ, అభిజీత్ లీడ్ రోల్స్ లో "మిస్ పర్ఫెక్ట్"

లాస్ట్ ఇయర్ "అతిథి", "దయా", "వధువు" వంటి ఎన్నో సూపర్ హిట్ వెబ్ సిరీస్ లు అందించిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్.. కొత్త ఏడాదిలో "మిస్ పర్ఫెక్ట్" అనే మరో సరికొత్త సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ప్రతి పని పర్ఫెక్ట్ గాచేసే మిస్టర్ పర్ఫెక్ట్ ల గురించి మాట్లాడుకుంటుంటాం...కానీ ఇక్కడ మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్ గా వర్క్ చేసింది, చేయించింది అనేది ఈ వెబ్ సిరీస్ లో హిలేరియస్ గా చూపించబోతున్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్. లావణ్య త్రిపాఠీ, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. మిస్ పర్ఫెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఇవాళ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ స్పందిస్తూ 'న్యూ ఇయర్ ను పర్ఫెక్ట్ గా మొదలుపెట్టబోతున్నాం...' అంటూ ట్వీట్ చేసింది. ఈ వెబ్ సిరీస్ హాట్ స్టార్ స్పెషల్స్ గా త్వరలో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ - "మిస్ పర్ఫెక్ట్" లాంటి ఒక యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొస్తున్నందుకు సంతోషంగా ఉంది. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్స్ ఎలాంటి మలుపులు తీసుకుంటాయి అనే కథతో ఎంటర్ టైనింగ్ లవ్ స్టోరీగా "మిస్ పర్ఫెక్ట్" ను రూపొందించాం. అన్ని వర్గాల ఆడియెన్స్ ఈ సిరీస్ తో కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను. అన్నారు.



## బెల్లంకొండ సాయి శ్రీనివాస్ #BSS10 టైటిల్ 'టైసన్ నాయుడు'



ప్రామిసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె చంద్ర దర్శకత్వంలో ఓ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు. #BSS10 తాత్కాలిక టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మాతలు కాగా, హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. హై బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ ను బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 'టైసన్ నాయుడు' అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ అద్భుతంగా ఉంది. బెల్లంకొండ శ్రీనివాస్‌ను బాక్సింగ్ ఎక్స్ పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ప్రేక్షకులని కట్టిపడేసింది. బాక్సింగ్ రింగ్‌లో నిలబడి, తనను తాను శక్తివంతుడిగా నిరూపించుకోవడానికి, తాను ఎగురుతూ ఎద్దును కొట్టగలనని గొప్పలు చెప్పుకునే సర్దార్ వాయిస్ ఓవర్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సర్దార్ మాటతో కథానాయకుడు పగలబడి నవ్వి యాక్షన్ లోకి దిగుతాడు. హీరో DSP (డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) గా పరిచయం అవుతాడు. బ్యాక్‌గ్రౌండ్‌లో మైక్ టైసన్ మెరుస్తున్న పోస్టర్‌తో అతను బాక్సింగ్ రింగ్‌లోకి ప్రవేశించిన చివరి ఎపిసోడ్ ఆడియన్స్ కు మాస్ స్టఫ్ అందించింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మజిల్డ్ బాడీ, గడ్డంతో మాస్‌గా కనిపించి ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నాడు. యాక్షన్ బ్లాక్ ఇంటెన్స్, ఫెరోషియస్ గా వున్నాయి.



## నిర్మాత కష్టాలు చెప్పిన హీరోయిన్!

హీరోయిన్ కం నిర్మాతగా రాణిస్తోంది తాప్సీ పన్ను. అమ్మడు బాలీవుడ్ జర్నీని డిఫరెంట్ గా ప్లాన్ చేసుకుని ముందుకు సాగుతుంది. తొలుత హీరోయిన్ గా అక్కడ సినిమాలు చేస్తూ బిజీ అయింది. అటుపై నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది. పరిమిత బడ్జెట్ లో సినిమాలు నిర్మించడం మొదలు పెట్టింది. ఓటీటీ లాంటి ప్లాట్ ఫామ్స్ అందుబాటులో ఉండటంతో కంటెంట్ ని మార్కెట్ డిమాండ్ ని బట్టి విక్రయించడం..అందు లో లాభనష్టాలు ఇలా అన్నింటి గురించి తెలుసుకుంది. తాజాగా చిన్న సినిమాల నిర్మాణం ఎలా ఉంటుంది? ఓటీటీలో రిలీజ్ చేస్తే వాటి పరిస్థితి ఏంటి? హిట్ కంటెట్ కి మార్కెట్ లో ఎలాంటి డిమాండ్ ఉంటుంది? ఫ్లాప్ అయితే పరిస్థితి ఏంటి? వంటి అంశాలపై తాప్సీ తన అనుభవాల్ని షేర్ చేసుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. `చిన్న బడ్జెట్ సినిమాలు ఓటీటీ ద్వారా కేవలం నిర్మాణ వ్యయాన్ని మాత్రమే రికవరీ చేస్తున్నాయి. అలా ఓటీటీలోకి తీసుకెళ్లాలన్నా ముందుగా పబ్లిసిటీ చేయాలి. ఆ ఖర్చు అదనంగా నిర్మాత చూసుకోవాలి. ఆ ఖర్చులు తిరిగి రావడం లేదు. నేరుగా ఓటీటీలో సినిమాలు రిలీజ్ చేసినట్లు అయితే స్టార్లు లేనందున వాటిపై ఆసక్తి ఉండటం లేదు. ప్రచారం కూడా రావడం లేదు. రిస్క్ చేసి థియేటర్లలో రిలీజ్ చేద్దాం అనుకున్నా సరైన రిలీజ్ కూడా కష్టమవుతుంది. అందువల్ల అలాంటి సినిమాలకు ఏమాత్రం గుర్తింపు ఉండటం లేదు. చివరికి సినిమా పై ఫ్లాప్ అనే ముద్ర పడుతుంది. పైగా ఆ సినిమాలు ఎనిమిది వారాల తర్వాత ఓటీటీ లో విడుదలవుతాయి. థియేటర్లో హిట్ అయిన సినిమానే ఓటీటీలోనే చూస్తున్నారు. నేరుగా ఓటీటీ రిలీజ్ అయిన సినిమాలు కంటెంట్ బాగున్నా స్టార్లు లేక రీచ్ అవ్వడం లేదు. జవాన్ లాంటి పెద్ద సినిమా జనాలు థియేటర్‌లో చూసేందుకు ఇష్టపడ్డారు. ఓటీటీలో కూడా సాలిడ్ రెస్పాన్స్ వస్తుంది. కానీ చిన్న-మధ్యతరహా బడ్జెట్ చిత్రాలకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై పుష్ దొకడం లేదు. ఓటీటీలో కంటున్యూగా సినిమాలు రిలీజ్ అవుతూనే ఉంటాయి. అవి ప్రేక్షకులకు చేరువ కావాలంటే ఆ సినిమా లకు మంచి ఊపు రావాలి. అది తీసుకురావడం అన్నది చాలా కష్టమైన పనిగానే మారింది` అని అన్నారు.ఇటీవలే తాప్సీ `ధక్ ధక్` అనే చిత్రాన్ని నిర్మించింది. ఇందులో ఫాతిమా సనా షేక్- దియా మీర్జా - సంజన సంఘీ నటించారు. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. దీంతో నష్టాలు తప్పలేదు.



## నయనతారతో మైత్రీవారి పాన్ ఇండియా మూవీ!

టాలీవుడ్ లో భారీ సినిమాలను నిర్మించే బ్యానర్లలో ఒకటిగా మైత్రీ మూవీస్ కనిపిస్తుంది. ఒకానొక దశలో ఏ సెట్ పై చూసినా మైత్రీ వారి సినిమాలే కనిపించాయి. అలాంటి ఈ బ్యానర్ పై ప్రస్తుతం 'పుష్ప 2' సినిమా రూపొందుతోంది. ఈ సినిమా పూర్తయిన తరువాతనే మిగతా ప్రాజెక్టుల సంగతిని ఆలోచన చేద్దామని మైత్రీవారు అనుకున్నారట.

'పుష్ప 2' సినిమా విడుదల తరువాత ఈ బ్యానర్ తమిళంలో నయనతార ప్రధానమైన పాత్రగా ఒక సినిమాను నిర్మించి, పాన్ ఇండియా స్థాయిలో దానిని రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్టుగా సమాచారం. ఆల్రెడీ ఈ కథను నయనతారకి వినిపించడం .. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిపోయాయని చెబుతున్నారు.

ఈ సినిమా కోసం ఇంతవరకూ నయనతార అందుకోని పారితోషికాన్ని మైత్రీ వారు ఆఫర్ చేసినట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది. ఈ కథ ఏ జోనర్ కి సంబంధించినది? దర్శకుడు ఎవరు? ఎప్పుడు సెట్స్ పైకి వెళ్లనుంది? అనే ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే, 'పుష్ప 2' విడుదల కావలసిందేనట. కనుక అప్పటివరకూ వెయిట్ చేయవలసిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.